స్థానికులకే బంజరు భూములు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ నియోజకవర్గంలో జరగబోయే అసైన్మెంట్ కమిటీలో పేద, బడుగు, బలహీన వర్గాలకు భూములు అందేలా అధికారులు పారదర్శకంగా చొరవ చూపాలని, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య దళిత కుల పోరాట సమితి జిల్లా కార్యనిర్వాహక సెక్రటరీ పడిగవెంకటరమణ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు కడప జిల్లా బద్వేల్ పట్టణంలో పిచ్చయ్య, వెంకటరమణలు విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కమలమ్మ పిరియడ్లో జరిగిన అసైన్మెంట్ కమిటీలో 17వేల ఎకరాలను అసైన్మెంట్ పాస్ చేసిందని, అందులో 8వేలఎకరాల భూమిని పేదలకు ఇచ్చినట్లు పొందుపరచడం జరిగిందేగాని, ఆ భూములను ఎక్కడ ఉన్నాయో సర్వే చేసిన పాపాన ఇంతవరకు పోలేదని నిజమైన లబ్ధిదారులకు ఆ భూములు ఏ ప్రాంతంలో ఉన్నాయో అయోమయంలో ఉన్నారని, మంజూరైన భూములను చూపించక పోవడం రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహించడం సబబు కాదని ఆయన అన్నారు. అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు భూ పంపిణీ చేయకపోతే, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భూములు మేమే స్వాధీనం చేసుకొని, పేదలు పంచుతామని చెప్పి ఆయన హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో దళిత సీనియర్ నాయకులు బండి జకరయ్య,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కే ఓబయ్య, కెవిపిఎస్ నాయకులు ఆర్ ఓబయ్య, దళిత నాయకులు బాలయ్య శ్రీనివాసులు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ, టీడీపీ మేనిపెస్టోలు ఎక్కడా సరితూగవు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వైసీపీ, టీడీపీ మేనిపెస్టోలు కాంగ్రెస్‌పార్టీకి ఎక్కడా సరితూగవని పీసీసీ మీడియా తులసిరెడ్డి స్పష్టంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ, వైసీపీ మేనిపెస్టోలను కాంగ్రెస్ మేనిపెస్టోలతో సరిచూస్తే నక్కకు నాగలోకానికి తేడా ఉన్నంత ఉందన్నారు. ఆంజనేయుని ముందు పిల్ల కోతులు కుప్పి గంతులు వేసినట్లుగా ఉందన్నారు. వైకాపా నవరత్నాలు నకిలీ రత్నాలుగా, రంగురాళ్లుగా,గులక రాళ్ళ,గుండ్రాల్లుగా తయారయ్యాయన్నారు. టిడిపి మేనిఫెస్టో లోని అన్ని అంశాలను కలిపినా కాంగ్రెస్ ఒక్క అంశానికి సరిపోవని తెలిపారు. కాంగ్రెస్ 6సూత్రాల సూపర్, డూపర్,బంపర్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. ఆరు లక్షల రూపాయల వరకు వ్యవసాయ రుణాల మాఫీ..ఐదు వందల రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ సరఫరా..ప్రతి నిరుపేద కుటుంబానికి నెలకు రు6000లు ఆర్థిక సాయం ప్రత్యేక హెూదా అమలు రాయలసీమకు,ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ తరహా అభివృద్ధి ప్యాకేజీ అమలు. పోలవరం పూర్తి చేయడం తో పాటు విభజన చట్టంలో పేర్కొనబడి అపరిష్కృతంగా ఉన్న అన్ని సమస్యల పరిష్కారం.కాంగ్రెస్ మేనిఫెస్టో లోని అంశాల అదనపు ఆర్థిక భారం రాష్ట్ర కాకుండా కేంద్రం భరిస్తుందన్నారు. వైకాపా,టిడిపి మేనిఫెస్టోల అదనపు ఆర్థిక భారం రాష్ట్ర బడ్జెట్ మీద పడుతుంది. దీనికోసం అప్పులన్నా చేయాలి లేదా పన్నుల భారమన్నా మోపాలన్నారు. ఈ రెండింటిలో ఏదో ఒకటి చేస్తే తప్ప ఆయా పార్టీలకు మనుగడ కష్టమన్నారు. ఈ భారాన్ని తిరిగి ప్రజలపైనే మోపుతారని స్పష్టంచేశారు. వైసీపీ, టీడీపీ మేనిపెస్టోలు కేవలం వాటి గురించి గొప్పలు చెప్పుకోవడానికి మినహా మరెందుకు పనికిరావన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, చెన్నకేశం, నాయకులు ఉత్తన్న, నరసింహారెడ్డి, బాలం సుబ్బరాయుడు, నామా వినయ్ శివారెడ్డి, బద్రి, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన దిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను మంగళవారం సాయంత్రం కడప టిడిపి నియోజకవర్గం ఇన్చార్జి అమీర్‌బాబు కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంను మైనార్టీ స్టేట్ కార్యదర్శి గూటూరు నజీర్, టిడిపి కడప సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా అమీర్‌బాబు మాట్లాడుతూ ఇంట్లో ఇల్లాలిగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణిగా నారా లోకేష్ తల్లిగా ఎన్టీఆర్ ట్రస్టు చైర్మన్‌గా ఉంటూ ఎన్నో కుటుంబాలకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్న నారా భువనేశ్వరి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉంటూ రాబోవు రోజుల్లో మరింత ప్రజలకు దగ్గర సేవలందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి అబ్దుల్ రాయల్ కరిముల్లా, రాష్ట్ర బీసీ కార్యదర్శి కోయిలకుంట శ్రీనివాసులు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాదెళ్ల దస్తగిరి, నగర యువజన అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, డివిజన్ ఇంచార్జిలు బండి జయశేఖర్, 47 డివిజన్ ఇంచార్జి కొండ్రెడ్డి జనార్దన్ రెడ్డి, కుంట శివ పుట్టు పోయిన శ్రీనివాసులు, ఆదిల్, ఆరిఫ్, గౌస్ పీర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో విద్యార్ధులకు ప్రవేశ ధరఖాస్తులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విధ్యార్థులు చేరేందుకు 2023-24కు ప్రవేశ ధరఖాస్తుల కొరకు విధ్యార్థులు పాఠశాలలో చేరేందుకు ఆహ్వాన ధరఖాస్తులను 6, 7, 8, 9లో విధ్యార్థులు చేరేందుకు పాఠశాలన ప్రిన్సిపల్‌ను సంప్రదించి సర్టిఫికెట్లతో విధ్యార్థుల యొక్క మొబైల్ వివరాలను పాఠశాలలో తెలియజేయాలని పాఠశాల ప్రిన్సిపల్ అనంతపద్మనాభ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. విధ్యార్థులకు రాతపరీక్ష జూలై 3వ తేదీన రాత పరీక్ష ఉంటుందని, రాత పరీక్ష ద్వారా ప్రవేశానికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఖాళీలు 6వ తరగతికి 65, 7వ తరగతికి 53, 8వ తరగతికి 50, 9వ తరగతికి 49 ఖాళీలు ఉన్నాయని, అలాగే నాబార్డు న్యూ గురుకుల పాఠశాలలో విధ్యార్థులకు ప్రత్యేక ధరఖాస్తులకు ఖాళీలు 6వ తరగతికి 77, 7వ తరగతికి 67, 8వ తరగతికి 66, 9వ తరగతికి 57 ఉన్నాయని అన్నారు. విధ్యార్థులు చేరేవారు తమ ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, క్యాస్ట్, ఇన్‌కం జిరాక్స్ కాపీలు ఉండాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8639273003 అనే నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో సర్వ మంగళదేవి పూజ కార్యక్రమం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పట్టణంలోని శ్రీ సత్యసాయి సేవాసమితి వారు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సర్వమంగళదేవి పూజ కార్యక్రమంలో సోమవారం రాత్రి అత్యంత వైభవితంగా అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు అలంకారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారని సేవా సమితి నిర్వాహకులు మంజునాథ సుధాకర్, సులోచన దేవి దంపతులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల 19వ తారీఖున అమ్మవార్ల అలంకారాలు ఉంటాయని ఒక్కొక్క నెలలో ఒక్కొక్క అలంకారం 16 శక్తి పీఠాలు సంబంధించి 16 నెలలు ఉంటుందన్నారు. సోమవారం సర్వమంగళ దేవి పూజ అంగరంగ వైభవంగా నిర్వహించంగ దాదాపు 60 మంది పైగా మహిళలు పాల్గొన్నారు. వచ్చిన మహిళలకు చీటీలు అందించగా అందరికీ ఓం సాయిరాం అని రాగ ఒకరికి మాత్రమే శ్రీ సర్వమంగళ దేవి అనుగ్రహం కలుగుతుంది. వారిలో పట్టణంలోని దియ్యాల మంజుల అమ్మవారి ఆశీస్సులు అందడంతో ఆమెకు కమిటీ నిర్వాహకులు అమ్మవారి ప్రతిమను పసుపు కుంకుమ పండ్లు ప్రసాదాలు అందజేశారు. పాల్గొన్న భక్తాదులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

మైదుకూరు ఎమ్మెల్యే రఘురాం రెడ్డి రాజకీయ ప్రస్థానంపై

ఘనంగా మూడు తరాల ప్రజాసారధి పుస్తక ఆవిష్కరణ సభ

పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి సురేష్, ఎంపీ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు ఎమ్మెల్యే రఘురాం రెడ్డి జన్మదినం సందర్భంగా పుస్తకావిష్కరణ మరియు జన్మదిన శుభాకాంక్షలు పెద్ద ఎత్తున తెలియజేసిన నాయకులు కార్యకర్తలు ప్రజలు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ అవినాష్ రెడ్డిలు మరియు ఇతర ఎమ్మెల్యేలు.సభకు పెద్ద సంఖ్యలో హాజరైన నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు. మూడు తరాల ప్రజాసారధి పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎంపీ అవినాష్ రెడ్డి మంత్రి ఆదిమూలపు సురేష్ ఎమ్మెల్యేలు.రఘురామిరెడ్డి రాజకీయాల్లో ఎత్తుపల్లాలు, గెలుపు ఓటములు అన్ని చవిచూసిన వ్యక్తి అన్నారు. పుట్టుకతోనే కుబేరుడు అయిన నిరాడంబరమైన జీవితాన్ని గడిపిన వ్యక్తి రఘురాం రెడ్డి మూడు తరాల ప్రజాసారథి రాబోవు తరానికి రాజకీయ వారధిని మంత్రి పదవితో రాజకీయాలు ముగించాలని అందుకు జగన్మోహన్ రెడ్డి సహకరించాలని కోరిన ఎమ్మెల్యే రఘురామి రెడ్డి జీవితం పుస్తక రచనకు సరైందన్నారు. రాజకీయాల్లో అత్యంత సీనియర్ నాయకులు మూడు తరాల రాజకీయాలను చూసిన వ్యక్తి ఎమ్మెల్యే రఘురాం రెడ్డి అన్నారు. మైదుకూరు ప్రాంత కేసి కెనాల్ రైతుల కోసం, నీటి కోసం అనేక ఉద్యమాలు చేశారు.పాల్గొన్న కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆదిమూలపు సురేష్ జిల్లా పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి మరియు జిల్లా మేయర్ సురేష్ బాబు మరియు ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మరియు జమ్మలమడుగు శాసనసభ్యులు డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్ రాయచోటి శాసనసభ్యులు గండికోట శ్రీకాంత్ రెడ్డి మరియు బద్వేలు శాసనసభ్యురాలు డాక్టర్ సుధా, రాజంపేట శాసన సభ్యులు మేడ మల్లికార్జున్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జున్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మండల సలహాదారుడు ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి, రాష్ట్ర చైర్మన్లు వైఎస్ఆర్సిపి ప్రముఖ నాయకులు మైదుకూరు నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చేనేత కార్మికులందరికీ ముద్ర రుణాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాజంపేట నియోజకవర్గంలోని న్యూ బోయనపల్లె, ఒంటిమిట్ట మండలంలోని కొత్తమాధవరం, సిద్దవటం మండలంలోని వన్ మాధవరం గ్రామాలలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో ఉన్నారని వారికి ఎటువంటి పరిషత్ లేకుండా ముద్ర రుణాలు మంజూరు చేయాలని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్ అన్నారు. మంగళవారం ఆయన చరవాణిలో ఒంటిమిట్ట విశాలాంధ్రతో మాట్లాడుతూ చాలా మంది మగ్గం చేస్తూ జీవనం సాగిస్తున్నారని వీరి జీవనం దుర్భరంగా మారిందని నేసిన చీరకు గిట్టుబాటు ధర లేక మార్కెట్‌లో చులకన భావం, ముడిసరుకుల ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్రప్రభుత్వంపై ఉందన్నారు. వర్షాకాలం వస్తే మగ్గం గుంతల్లోకి నీరు చేరి రెండు మూడు నెలలు పనులు చేయలేక దుర్భర జీవితాలు గడుపుతున్నారని ఆయన అన్నారు. ఇలాంటి చేనేత కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై బ్యాంకర్లపైన ఎంతైనా ఉందన్నారు. చదువుకున్న యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక వలస వెళుతున్నారని వీరందరికీ ఎలాంటి పరిషత్‌లు లేకుండా ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత పూచీకత్తు మీద లక్ష రూపాయలు ముద్ర రుణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తూతూ మంత్రంగా వైసీపీ కార్యకర్తలకే ఇస్తున్నారని అలాకాకుండా పార్టీలకతీతంగా అందరికీ బ్యాంకర్లు, రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

మానసిక ప్రశాంతత యోగాతోనే సాధ్యం

నేడు ప్రపంచ యోగా దినోత్సవం

విశాలాంధ్ర -రాజంపేట: మానసిక ప్రశాంతతకు యోగ ఎంతో మంచిదని చెప్పడంలో సందేహం లేదు.జూన్ 21న ప్రపంచ వ్యాప్తంగా 'అంతర్జాతీయ యోగా దినోత్సవము' నిర్వహిస్తున్నారు.. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరిపేందుకు ప్రతిపాదన చేయడం, ఈ తీర్మానానికి 193 ఐరాస(ఐక్య రాజ్య సమితి) ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇవ్వడం తెలిసిందే. భద్రతా మండలిలో శాశ్వత సభ్యులుగా ఉన్న అమెరికా, ఇంగ్లాండ్ , చైనా , ఫ్రాన్స్ , రష్యా వంటి దేశాలు సహ ప్రతినిధులు కూడా ఈ తీర్మానంపై విస్తృతమైన చర్చల తరువాత డిసెంబర్ 2014 లో ఆమోదించారు.దీంతో 2015 జూన్ 21 న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం ఏంటంటే.. జూన్ 21 ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఈ రోజుకు ఆయా ప్రత్యేకతలు కూడా ఉన్నాయి. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో అదే రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి భారత ప్రధాని మోదీ సూచించారు. యుజ్ అనగా 'కలయిక' అనే సంస్కృత ధాతువు నుండి 'యోగ' లేదా 'యోగము' అనే పదం ఉత్పన్నమైంది. 'యుజ్యతేఏతదితి యోగః', 'యుజ్యతే అనేన ఇతి యోగః' వంటి నిర్వచనాల ద్వారా చెప్పబడిన భావము. యోగమనగా ఇంద్రియములను వశపరచుకొని, చిత్తమును ఈశ్వరుని యందు లయం చేయుట. మానవుని మానసిక శక్తులన్నింటిని ఏకమొనర్చి సామాన్య స్థితిని చేకూర్చి భగవన్మయమొనరించుట. ఇలా ఏకాగ్రత సాధించడం వలన జీవావధులను భగ్నం చేసి, పరమార్ధ తత్త్వమునకు వెళ్లడమే యోగ. 'యోగము' అంటే సాధన అనీ, అదృష్టమనీ కూడా అర్థాలున్నాయి. యోగా అనేది ఒత్తిడిని తగ్గించడంలో, శారీరక బలాన్ని పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

యోగాతో ఎముకలు దృఢంగా

వయస్సు పెరిగే కొద్దీ ఎముకల్లో ఉండే క్యాల్షియం కూడా తరుగుతూ ఉంటుంది. దీని ఫలితంగా ఎముకలు బలహీనం అయిపోతాయి. ఈ పరిస్థితుల్లో బోలు ఎముకల వ్యాధి సోకె అవకాశం ఉంది. యోగాలో కొన్ని ఆసనాలు చేయడం ద్వారా ఎముకలు శక్తివంతమై వాటి యొక్క బరువు కూడా పెరుగుతుందని యోగా నిపుణులు చెబుతున్నారు. యోగా వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా మారతారు. యోగా అనేది ఓ దివ్యౌషధం అని గుర్తుంచుకోవాలి. క్రమం తప్పకుండా యోగా చేస్తే మనస్సు ప్రశాంతంగా ఉంటుంది.శ్వాసక్రియలో ఇబ్బందులు లేకుండా ఉంటుంది. అలాగే శరీరంలో వీటితో పాటు కొన్ని రకాల హార్మోన్స్ విడుదల అవుతాయి. ఈ కారణంగా శరీరం రిలాక్స్ అవుతుంది. చక్కని విశ్రాంతి పొందుతారు. వృద్ధాప్య ఛాయలు దూరమవుతాయి. యోగా వల్ల నిద్రలేమి సమస్యలు దూరం అవుతాయి. కంటి సమస్యలు, మిగతా ఆరోగ్య సమస్యలు కూడా తగ్గుతాయి. కొవ్వు నిల్వలు సమతుల్యంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకున్నవారికి యోగా అద్భుత ఔషధమని చెప్పొచ్చు.

మామిడి పంటలో సస్యరక్షణ పద్ధతులపై రైతులకు శిక్షణ

ఉద్యానశాఖధికారిణి టి.నాగమణి

విశాలాంధ్ర-రాయచోటి : రాయచోటి మండలంలోని గ్రామాల రైతులకు మామిడి పంటలో కాయల కోత తర్వాత ఆచరింవలసిన సస్యరక్షణ సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతు శిక్షణ కార్యక్రమం ఉద్యానశాఖధికారిణి టి.నాగమణి అధ్వర్యంలో యండపల్లి, గోర్లముడివీడు,మాధవరం గ్రామాల రైతులకు మామిడి పంటలో కాయల కోత తర్వాత ఆచరింవలసిన సస్యరక్షణ మరియు సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మామిడి లో కాయలు కోసినప్పటి నుండి తగు జాగ్రత్తలను పాటించినట్లైతే నాణ్యతతో కూడిన మంచి దిగుబడులు పొందవచ్చని సూచించారు. కాయలు కోసిన తర్వాత 15-20 రోజులు చెట్లకు విశ్రాంతి నిచ్చిన తర్వాత కొమ్మ కత్తిరింపులు చేపట్టాలని సూచంచారు. గుబురుగా పెరిగిన చెట్లలో సూర్య రష్మి, గాలి లోపలికి ప్రసరించెల తలపైన కొమ్మలను, తూర్పు పడమర దిక్కులలో ఉన్న కొమ్మలను, ఎండుపుల్ల , చీడపీడలు ఆశించిన కొమ్మలు, తొడిమ కొమ్మలను, ఎండి పోయిన పూత కాడలను కత్తిరించి తొలగించాలని సూచించారు. కత్తిరింపులు చేసిన వెంటనే కోసిన కొమ్మ భాగానికి మరియు చెట్లు పూర్తిగా తడిచెల 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని వివరించారు. తొలకరి వర్షాలు పడగానే వాలుకు అడ్డంగా దున్నాలి. దున్నకాలు చేపట్టడం ద్వారా వర్షపు నీరు భూమిలో ఇంకి తేమ శాతం పెంచడం జరుగుతుంది మరియు కలుపుని నివారించుకోవచ్చున్నారు. 10 సంవత్సారాలు పైబడిన చెట్లకు

వర్షాధారం తోటల్లో ప్రతి చెట్టుకు 2 కిలోల యూరియా , 5 కిలోల సూపర్ ఫాస్పేట్ మరియు 1.5 కిలోల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ వేయాలి. నీటి వసతి కల్గిన తోటల్లో 1 కిలో యూరియా , 5 కిలోల సూపర్ ఫాస్పేట్ మరియు 750 గ్రాముల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ చొప్పున వేయాలి. పిందెలు గోలీ సైజులో ఉన్నప్పుడు మిగతా 1 కిలో యూరియా 750 గ్రాముల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ వేయాలని సూచించారు. ఎరువులను చెట్లకు 4-5 అడుగుల దూరంలో చేసిన గాడిలో వేసి మట్టిలో కలిపి నీరు పారించాలి. జులై లో పచ్చిరొట్టే పైర్లయిన జనుము, జీలుగా, పెసర, అలసంద, ఉలవలు, పిల్లిపెసర లాంటి పంటలు వేసి పూత దశలో కలియదున్నలని సూచించారు. జింక్, బోరాన్ ధాతువుల లోపాలను నివారించడానికి 5 గ్రాముల జింక్ సల్ఫేట్, 2 గ్రాముల బోరాన్ లీటరు నీటికి లేదా ఫార్ములా-4 పొడిని లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున కలిపి 15 రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేయాలని వివరించారు. ప్రతి మామిడి రైతు డ్రిప్ పద్ధతిని పాటించల న్నారు. ఈ కార్యక్రమం నందు రైతు భరోసా కేంద్ర సిబ్బంది కవిత, కిరణ్ కుమార్ రాజు, ప్రసన్న, నిరంజన్ మరియు రైతులు పాల్గొన్నారు.

జెఎన్‌టియులో బీటెక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-కడప: పులివెందుల జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో జూన్ నెలలో నిర్వహించినటువంటి బీటెక్ నాల్గవ సంవత్సరం రెండవ సెమిస్టర్ రెగ్యులర్(ఆర్ 19) అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.వసుంధర తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 24 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్లు, 83.33 ఉత్తీర్ణత శాతం సాధించినట్లు తెలిపారు. ఈ ఫలితాలను కొద్ది సమయంలోనే విడుదల చేసినందుకు పరీక్ష కేంద్ర విభాగాధిపతులైన ప్రొఫెసర్ కె. త్యాగరాజన్, డాక్టర్ ఎస్.రాధాక్రిష్ణలను ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్ అభినందించారు. పరీక్ష ఫలితాలను కళాశాలల వెబ్ సైట్ లో పొందుపరిచామని, విద్యార్థులు వెబ్ సైట్ లో పరీక్ష ఫలితాలు తెలుసుకోవచ్చు అన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.వసుంధర, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి, పరీక్ష కేంద్ర విభాగాల అధిపతులు, వివిధ డిపార్ట్మెంట్‌ల విభాగాధిపతులు అభినందించారు.

రక్తదాన ప్రచారం కూడా ఎంతో అవసరం

టిడిపి కడప సిటీ ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : రక్తదానం మరొకరికి ప్రాణదా నమని రక్తదాన ప్రచారం కూడా ఎంతో అవసరమని కొండ సుబ్బయ్య అన్నారు. రెడ్ క్రాస్ సంస్థ నుండి బెస్ట్ వాలంటరీ అవార్డును అందుకున్న అబ్దుల్ రాయల్ కరిములను ఎంఎం హాస్పిటల్ నందు ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్. ఎస్ ఎం. ఆసిఫ్. కొండ సుబ్బయ్య లు శాలువాతో ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ దాదాపు మూడు సంవత్సరాల నుండి కడప నగరంలో రక్తదాన కరపత్రాలు పంచుతూ ప్రజల్లో అవగాహన కల్పిస్తూ తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న అబ్దుల్ రాయల్ కరీముల్లా సేవలు అభినందనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రియ, అయ్యవారమ్మ, వినయ్, వినయ్, నాదెళ్ల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలనపై శిక్షణ

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : బి.కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం వైద్యాధి కారి వినీత్ కుమార్ రాజు ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమంపై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ఈ నెల 26 సోమవారం నుండి మండలంలోని 10 సచివాలయముల పరిధిలోని 40 గ్రామాలలోని 5422 ఇళ్లకు సంబంధించిన 24172 జనాభాను సర్వే చేయడం అనుమానిత కుష్ఠు వ్యాధి కేసులను గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగమణి, మండలఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు విలియం, విజయలక్ష్మి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, బీసీ సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలను కడప నగరంలో బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం కడప నగరం ఎర్రముక్కపల్లిలోని నిరాశ్రయుల వసతి గృహంలోని పేద పిల్లలు, వృద్ధులతో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, యాటగిరి రాంప్రసాద్‌లు కేక్ కట్ చేయించి, అనంతరం వృద్ధులకు, పిల్లలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్, రాంప్రసాద్‌లు మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి నిరంతరం శ్రమించే వ్యక్తి కొల్లు రవీంద్ర అని కొనియాడారు. కొల్లు జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం సామాజిక కార్యక్రమాలను కడపలో నిర్వహిస్తు న్నామని, కొల్లు రవీంద్ర భవిష్యత్ లో మరెన్నో ఉన్నతమైన పదవులు అలంకరించాలని, నిండు నూరేళ్ళు ఆయు ఆరోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని యాటగిరి రాంప్రసాద్ కోరుకున్నారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో పత్తి దగ్ధం

లబోదిబోమంటున్న రైతు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని పెద్దనపాడు గ్రామంలో మంగళవారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. సుమారు 80క్వింటాళ్ల పత్తి, 5బస్తాలు అరికెలు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానిక రైతు లింగాల బాలగంగిరెడ్డి తన పొలంలో పండించిన పంటలను ఇంటి వద్ద నిల్వ ఉంచాడు. షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం నెలకొంది. సమాచారం అందుకున్న జువారి సిమెంటు పరిశ్రమకు చెందిన అగ్నిమాపక దళాలు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి నష్టవివరాలను నమోదు చేసుకున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట తన కళ్లెదుటే అగ్నికి ఆహుతి కావడంతో రైతు బాలగంగిరెడ్డి తల్లడిల్లి పోయాడు. ప్రభుత్వం రైతును ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సన్మానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: శ్రీశైలం శ్రీఉమా లింగేశ్వరస్వామి దేవాంగ నిత్య అన్నదాన సత్రం కమిటి నూతనంగా ఎన్నుకోబడిన ఉట్టి నాగశేలం, ఉట్టి నాగశయనంలను ఆంధ్రప్రదేష్ రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ రాగా నరసింహారావు మరియు హనుమాన్‌నగర్ శ్రీ రామలింగ చౌడేశ్వరి జ్యోతి ఉత్సవ కమిటీ సభ్యులు కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జలంధర్, రాగాలచిన్నవీరయ్య, చంద్రశేఖర్, సుబ్బరాయుడు, మల్లికార్జునతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



జగనన్న విద్యా కానుక కిట్లు వందశాతం బయోమెట్రిక్ వేయించాలి

సమగ్ర శిక్ష జిల్లా పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర -కడప : జేవీకే-4 100% బయోమెట్రిక్ వేయించుటలో సచివాలయ, విద్యాశాఖ ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి రాష్ట్రంలో వైఎస్ఆర్ జిల్లాలో ప్రథమ స్థానంలోని నిలపాలని సమగ్ర శిక్ష జిల్లా పథక అధికారి డాక్టర్ అబవరం ప్రభాకర్ రెడ్డి సూచించారు. సోమవారం కడప నగరంలోని నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్, నగరపాలక బాలుర ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణి, పుష్పలత ఆధ్వర్యంలో స్వయంగా విద్యార్థులచే బయోమెట్రిక్ అథెండికేషన్ వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు సమగ్ర శిక్ష పరిధిలో పనిచేస్తున్న సీఆర్‌పీలు, సచివాలయ విద్య కార్యదర్శి సహకారంతో వాలంటరీలు జేవీకె-4 లో వందశాతం బయోమెట్రిక్ వేయించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులచే బయోమెట్రిక్ వేయించారు 58747 పంది విద్యార్థులు ఈ రోజుకు బయోమెట్రిక్ వేయించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబడిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సీఆర్‌పీ కృష్ణ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నాపరాళ్ల గనులపై దాడులు-బృందాలుగా తనిఖీలు

'విశాలాంధ్ర' కథనానికి స్పందన

యథేచ్ఛగా విద్యుత్ చౌర్యం
- నాపరాయి గనుల్లో అధికం
- కొరవడిన ట్రాన్స్‌కో విజిలెన్స్
- మంత్రి ఆదేశాలు బేఖాతర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండలంలోని నాపరాళ్ల గనులలో పెద్ద ఎత్తున కొనసాగుతున్న విద్యుత్ చౌర్యంపై ఆ శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించారు. ఇందులో భాగంగా మంగళవారం పలు గనులపై ఏకకాలంలో దాడులు నిర్వహించి తనిఖీలు చేశారు. ప్రొద్దుటూరు డివిజన్ పరిధిలోని నలుగురు ఏడీలు తమ సిబ్బందితో కలిసి బృందాలుగా విడిపోయి పలు గనులలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. అలాగే పోట్లదుర్తి, చిలమకూరు గ్రామాలలో సైతం విద్యుత్ చౌర్యంతో అకస్మిక తనిఖీలు కొనసాగాయి. పదిమంది ఏఈలు దాడులలో సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఇటీవల విశాలాంధ్ర దినపత్రికలో విద్యుత్ చౌర్యంపై వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు స్పందించి చర్యలకు ఉపక్రమించారు. పూర్తి వివరాలు అందాల్సి ఉంది. కేసుల నమోదు, ఇతర వివరాలు తెలియాల్సి ఉంది. దాడులలో స్థానిక అధికారులు నరసింహారెడ్డి, సుబ్బారావుతో పాటు డివిజన్ పరిధిలోని అధికారులు పాల్గొన్నట్లు సమాచారం.

సీసీ రోడు పనులకు ఎమ్మెల్యే పూజ

విశాలాంధ్ర-చెన్నూరు : జాతీయ రహదారి నుండి వనం వీధి వరకు సీసీ రోడ్డు పనులకు గాను మంగళవారం కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పూజ కార్యక్రమాలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఇబ్బందుల దృష్ట్యా వర్షాకాలంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. త్వరలోనే పనులను పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేందుకు రోడ్డును పూర్తి చేస్తామన్నారు. కాంట్రాక్టరు వేణుగోపాల్‌రెడ్డి ప్రజలు సహకరిస్తే నెలలోపే పనులు పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీనాయకులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని సచివాలయం పరిధిలో ఉన్న పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా కేంద్రాలు, సచివాలయం భవణాలను, హెల్త్‌క్లీనిక్ భవణాల పనులను వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆయన పెండింగ్‌లో ఉన్న పనులను మండల స్థాయి అధికారులతో తహసీల్దార్ ఈశ్వరయ్య, అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి, ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు ప్రతాప్‌రావు, ఏఈ ప్రవీణ్, ఉపాధి ఏపీఓ వసంతకుమార్‌లు కలిసి పనులు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులు ఆదేశాల మేరకు ప్రతి పంచాయతీలో ఉన్న ప్రభుత్వ భవణాలను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామాలలో వీటి నుండే పరిపాలనను కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతోనే గ్రామాల నుండి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఛైర్‌పర్సన్

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రజా నాయకుడు, రాజకీయ సీనియర్ నేత, మైదుకూరు ఎమ్మెల్యే ఎస్.రఘు రామిరెడ్డి జన్మదినం సంధర్భంగా ఆయన నివాసంలో జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్, వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజి వేదపండితులతో కలిసి ఎమ్మెల్యేకు పూలమాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ నాయకునిగా ప్రజల పక్షాణ నిరంతరం కృషి చేస్తూ మూడు తరాలుగా రాజకీయ ప్రస్థాణంలో అలుపెరగని పోరాంటం చేసిన పెద్దాయన ఆయన కుటుంబానికి సుఖసంతోషాలు, వీరబ్రహ్మేంద్రస్వామి ఆశీస్సులు ఉండాలని తెలిపారు. ఎన్నికలలో కూడ ఘనవిజయం సాధించి మంత్రి పదవి పొందాలని వీరబ్రహ్మేంద్రస్వాముల వారిని ప్రార్ధిస్తున్నామని ఆయన తెలిపారు.

పాలసేకరణలో లక్ష్యాన్ని అధిగమించాలి: కలెక్టరు

విశాలాంధ్ర-కడప: పాలసేకరణలో నిర్దేశించిన లక్ష్యాన్ని అదిగమించాలని కలెక్టర్ విజయరామరాజు సూచించారు. పులివెందుల పట్టణంలో మంగళవారం ఓఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి, డిఆర్డిఏ పిడి ఆనంద్ నాయక్ ఆధ్వర్యంలో పాలధర పెంపు తదితర అంశాలపై ఎంపీడీవోలు ,సీసీలు ,ఏపీఎంలు,పశువైద్య సిబ్బంది , సచివాలయ సిబ్బందితో కలిసి ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఒక్కో మండలానికి పాల సేకరణలో లక్ష్యం విధించామని ఆ లక్ష్యాన్ని ఆగస్టు 10వ తారీకు అధిగమించాల ఆదేశించారు . తొండూరు మండలానికి రోజుకు 2500 లీటర్లు, చక్రాయపేట 6,000,పెండ్లిమర్రి 1500 ,వీయన్ పల్లి 1500 ,వేంపల్లి 3000 , వేముల 3000 , పులివెందుల 3000 లీటర్లు పాల సేకరణ లక్ష్యాన్ని ఆగస్టు 10వ తారీకు లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ కోరారు. ఎంపీడీవోలు ,ఏపీఎంలు పాల సేకరణ పెంపుపై దృష్టి సారించి లక్ష్యం సాధించాలన్నారు .ఇకపై ప్రతి మంగళవారం పాల సేకరణ లక్ష్యాలపైసమీక్ష కూడా ఉంటుందని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశులు, ఏరియా కోఆర్డినేటర్ నీలకంఠారెడ్డి, డిసి ఓ సుభాషిని, జిల్లా పశువైద్యాధికారిని శారద తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యకు గాలి మీద మేడలు కడుతున్న జగన్‌ప్రభుత్వం:ఏఐఎస్ఎఫ్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : మంగళవారం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో కడప నగరంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి వలరాజు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న తులకు ఉచితంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పుస్తకాలు అందించాలని విద్యా సంవత్సరం మొదలైన పాఠ్యపుస్తకాల అందించకుండా ఇంకా పూర్తి స్థాయిలో విద్యా కానుక అందించామంటూ ప్రకటించుకోవడం హేయమైన చర్య అని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పెద్దపీట వేస్తున్నామన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, మండలానికి రెండు జూనియర్ కళాశాలలు ప్లస్ టు కళాశాలలుగా ప్రకటించి వాటికి సంబంధించిన జూనియర్ లెక్చరర్ పోస్టు భర్తీ చేయకుండా, ఇన్ఫ్రాస్ట్రక్చర్ పెంచకుండా, పుస్తకాలు అందించకుండా నయవంచనకు గురి చేస్తున్నారు,ఫలితంగా కడప జిల్లాలో ఉన్నటువంటి చాలా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 0% పర్సెంట్ మొదలుకొని బిలో 40%పర్సెంట్ మాత్రమ ఎక్కువ శాతం కడప జిల్లాలో వచ్చిన జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులు జగనన్న సభలు సమావేశాలకు విద్యార్థులను తరలించడానికి ఆలోచన చేస్తారు తప్ప విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని అన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు పుస్తకాలు కావాలంటే 1200 రూపాయలు ఇంటర్ బోర్డ్ కు చెల్లించాలని తీసుకుని నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకొని, రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థిని, విద్యార్థులను కలుపుకొని ఉచితంగా ఇచ్చేంతవరకు పోరాడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం డీఈవీవో శ్రీనివాసులుకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు బి అరుణ్, కుమార్ కే శివశంకర్ జిల్లా సమితి నాయకులు వర్ధన్ విద్యార్థులు పాల్గొన్నారు.

మార్నింగ్ విజిట్‌లో నగరపాలక సంస్థ కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ మంగళవారం మార్నింగ్ విసిట్‌లో భాగంగా నాగరాజు పేట, అల్మాస్పేట ప్రాంతాలను సంబంధిత ఇంజనీరింగ్ విభాగ అధికారులు పారిశుధ్య విభాగ అధికారులు సంబంధిత కార్పొరేటర్స్ వారితో కలిసి ఆ ప్రాంతాలను పరిశీలించారు. నాగరాజుపేట ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా పారిశుద్ధ కార్మికుల హాజరు పట్టికలను పరిశీలించారు. సెక్రటరీలు తప్పనిసరిగా యూనిఫామ్ మరియు ఐడి కార్డులను ధరించాలని సూచించారు. కోటిరెడ్డి సర్కిల్ నుండి బుగ్గ వంక వరకు ఉన్నటువంటి డ్రైన్ డీసెల్టింగ్ చేయు విధంగా చర్యలు చేపట్టవలసిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. బుగ్గ వంక రోడ్డు నందు గల రాజీవ్ గాంధీ నగర్ డ్రైన్ ఏర్పాటు చేయుటకు తగిన ప్రణాళికలను సిద్ధం చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. డివిజనల్ నందు డ్రైన్ బ్లాక్ పేజీలను శుభ్రం చేసే విధంగా చర్యలు చేపట్టాలని శానిటేషన్ విభాగ అధికారులకు సూచించారు. జిల్లా కోర్ట్ మరియు మున్సిపల్ ఆఫీస్ నుండి బుగ్గ వంకకు వెళ్ళు డ్రైన్ పరిశీలించి అక్కడ చేయవలసిన పనులను తగిన చర్యలు చేపట్టవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. సంఘం ఫంక్షన్ హాల్ వద్ద ఉన్నటువంటి గార్బేజి పాయింట్ శుభ్రం చేయించి మధ్యాహ్నం షిఫ్ట్ వెహికల్ చెత్త స్వీకరణ చేయు విధముగా చర్యలు చేపట్టవలసిందిగా శానిటేషన్ విభాగ అధికారులను ఆదేశించారు. నార్త్ జోన్ నందు కమర్షియల్ కాంప్లెక్స్ మరియు షాపులు నందవలన గార్బేజ్ లిఫ్టింగ్ తగిన సమయానికి స్వీకరించే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత ప్రాంతాల నందు చెత్త ను శుభ్రం చేయు విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా సానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు.

ఎంఈఓ-2గా ప్రభాకర్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండల రెండవ విద్యాశాఖ అధికారిగా డి. ప్రభాకర్ మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఆయన ఒంటిమిట్ట మండలం మంటపంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. ఈ ఏడాది జూన్‌లో జరిగిన బదిలీలలో పెండ్లిమర్రి మండలం చౌటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా బదిలీ అయ్యారు. ప్రస్తుత ప్రమోషన్లలో భాగంగా ఆయన ఒంటిమిట్ట మండల రెండవ విద్యాశాఖ అధికారిగా ఎన్నికయ్యారు. ఆయనను ఒంటిమిట్ట ఎంఆర్సి కార్యాలయంలో ఒంటిమిట్ట మండల ఎంఈఓ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో మండల ఉపాధ్యాయులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ప్రభాకర్ మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలానికి ఎంఈఓగా రావడం తమ అదృష్టమని అన్నారు. తన బాల్యమిత్రుడు, ఆప్త మిత్రుడైన ఎంఈఓ వెంకటసుబ్బయ్య తో కలిసి పనిచేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పాఠశాలల్లో ప్రభుత్వం నిర్వహించే అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని మండలాన్ని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో ఉంచేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంఈఓ-2 గా సుభాషిణి

విశాలాంధ్ర-కమలాపురం : మండల విద్యాశాఖాధికారి-2గా మంగళవారం స్థానిక వనరుల కేంద్రంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. గతంలో పెండ్లిమర్రి మండలం నందిమండలం హై స్కూల్ నుండి అదునపు యంఈఓ-2గా నియామకం కాబడ్డారు. ఇందులో భాగంగా ఎంఈఓ జాఫర్ సాదిక్ ఏపీటీఎఫ్ సభ్యులు ఆమెను సాధరణంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, ఫయాజ్, దాసరి శ్రీనివాసులు, జాకీర్ హుస్సేన్, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యోగా దినోత్సవం విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-కడప: తొండూరులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం నిర్వహించనున్న యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దామని ఆయుష్ వైద్యులు డాక్టర్ నాగముని నాయక్, ముక్తార్ అహమ్మద్‌లు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్ శాఖ, నెహ్రూ యువ కేంద్రం మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ల సంయుక్త ఆధ్వర్యంలో తొండూరు మండల కేంద్రంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు అదే రోజున బాలికల గురుకుల పాఠశాలలో యోగా గురువు ఓమ్ ప్రకాష్ ఆధ్వర్యంలో యోగా శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తారని వైద్యులు వెల్లడించాడు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉషారాణి,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు,ఉపాధ్యాయ బృందం, నేత్రనిధి టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ తారక్‌నాథ్ ఆదర్శప్రాయుడు

విశాలాంధ్ర-కడప: స్టేట్ బ్యాంక్ స్టాఫ్ యూనియన్ వ్యవస్థాపకులు కామ్రేడ్ తారక్‌నాథ్ ఆదర్శప్రాయుడని పులివెందుల ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ ప్రమోద్‌కుమార్ అన్నారు. తారక్‌నాథ్ 19వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలో క్షయ రోగులు, హెచ్ఐవి బాధితులకు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుత కామ్రేడ్ తారక్ నాథ్ సేవలు మరువలేనివని, ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు పయనించాలని కోరారు. కార్యక్రమంలో లోకల్ కార్యదర్శులు ఓబులేసు, జిలాని బాషా, అన్వేష్ రెడ్డి, రామరాజు, రాజేష్, చంద్రనారాయణ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, బ్యాంకు సిబ్బంది, టీబీ సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి, నాగుల నాయక్, ఐసీటీసీ, ఎస్‌టిఐ కౌన్సిలర్ లు వెంకటసుబ్బయ్య, బాదల్ వల్లి, నేత్రనిధి టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కుస్టువ్యాధి నివారణపై అవగాహన

విశాలాంధ్ర-కడప: పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం కుస్టు నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రదీప్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు కుస్టు వ్యాధిపై ఇంటింటా సర్వే చేపట్టాల్సి ఉందన్నారు. ఈ సర్వే ద్వారా కుస్టువ్యాధి గ్రస్తులను గుర్తించేందుకు వీలుందన్నారు. కుస్టు లక్షణాలు కనిపిస్తే అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరాలించాల్సి ఉందన్నారు. కుస్టును పూర్తిగా నివారించేందుకు ప్రభుత్వం సర్వే కార్యక్రమం ఏర్పాటు చేస్తోందన్నారు. కుస్టువ్యాధిని గుర్తించేందుకు సంబంధిత వివరాలను ఆయన వివరించారు. ఈ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీపీఎమ్ఓ సుబ్బారెడ్డి కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సతీష్‌కుమార్, ఆశావర్కర్లు, వైద్యసిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారిగా పుత్తా విజయరెడ్డి బాధ్యతలు

విశాలాంధ్ర - వల్లూరు : వల్లూరు మండల ఉప విద్యాశాఖ అధికారిగా పుత్తా విజయ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో కడప కాగితాల పెంట ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ ప్రమోషన్ నిమిత్తం వల్లూరు 2 ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ విజయరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రధానోపాధ్యాయులుగా తదుపరి మండల విద్యాశాఖ అధికారిగా రావడం అనేది ఆనందంగా ఉన్నది అన్నారు. సకాలంలో ప్రతి పని పూర్తి చేయడం లక్ష్యంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రతి పాఠశాలను సందర్శించి విద్యా ప్రమాణాలను నాణ్యతను పరిశీలించి ప్రభుత్వ కార్యక్రమాలు పాఠశాలలో పందశాతం అమలయ్యేలా కృషి చేస్తానని తెలిపారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని ఎస్సీ బాలికలవసతి గృహంలో వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే వ్యక్తులు ఆరోగ్యంగా ఉంటారని కమలాపురం సబ్ యూనిట్ మలేరియా అధికారి నాగలక్ష్మి రెడ్డి పేర్కొన్నారు. వసతి గృహం నందున పిచ్చికారి చేసిన ద్రవ్యాన్ని వసతి గృహం నందున విద్యార్థులనిల ఉపయోగపడే గదులలో పిచికారి ద్రవాన్ని చల్లించారు పిచికారి ద్రవం 40 రోజుల వరకు పనిచేస్తుందని తెలిపారు. దోమలు కుట్టకుండా వసతి గృహం విద్యార్థినిలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతిగృహం అధికారిని ఎస్సీ బా ఏఎన్ఎం ధనలక్ష్మి వసతి గ్రహం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో యోగా కేంద్రం

చైర్మెన్ కొత్తమిద్దె

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులోని శ్రీ అగస్తేశ్వరస్వామి దేవస్థానంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం యోగా కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యోగా అనేది మనలో అతర్లీనంగా ఉండే శక్తిని సమతుల్యమైన పద్ధతిలో మెరుగు పరచుకోవడానికి ఉపకరించే ఒక క్రమశిక్షణ వంటిదని పేర్కొన్నారు. కాలక్రమేనా స్వయం అనుభూతిని సాధించుకోవడానికి ఇది ఒక మార్గం చూపిస్తుందన్నారు. యోగా గురువులు రామసుబ్బారెడ్డి, శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రతి రోజు ఉదయం 6గంటల నుంచి క్లాసులు ప్రారంభం అవుతుందన్నారు. శివాలయంలో ఉండే వేదపాఠశాల విద్యార్థులకే కాకుండా పట్టణ ప్రజలకు ఈ యోగా క్లాసులలో అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ ధర్మకర్తలు కె.వెంకటసుబ్బయ్య, డి.వెంకటేషు, డి.భారతి తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన గృహ నిర్మాణాలను పూర్తిచేయాలి

విశాలాంధ్ర-లింగాల: త్వరితగతిన జగనన్న పక్కా గృహాల నిర్మాణాలను పూర్తి చేయాలని జిల్లా గృహ నిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టరు కృష్ణయ్య అన్నారు. లింగాల మండలం దొండ్లవాగు, అక్కులుగారిపల్లె గ్రామాలల్లో జగనన్నకాలనీలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎతో ప్రతిస్టాత్మంగా నిరుపేదలకు పక్కా గృహాలను కల్పించాలన్న ఉద్దేశంతో కార్యక్రమం చేపట్టారన్నారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసేందుకు లబ్ధిదారులు, అధికారులు కృషి చేయాలి కోరారు. అధికారులు లబ్ధిదారులను సమన్వయం చేసుకుని క్షేత్రస్థాయిలో ఉండే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ నిర్మాణాలు పూర్తయ్యేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

నాయకులకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం అభివృద్ధి చెందుతున్న తరుణంలో నగరంలోని అన్ని కూడళ్లలో అభివృద్ధి పనులలో భాగంగా నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ సర్కిల్ కూడలి కూడా విస్తీర్ణ పనులలో భాగంగా గతంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం కన్నా 15 అడుగుల ఎత్తున అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వైసీపీ నాయకులు సోమవారం మేయర్, కమిషనర్లకు వినతిపత్రం సమర్పించారు. అందుకు అంగీకరించి చేస్తామనడం సంతోషదగ్గ విషయం అన్నారు. ఇందుకు గాను డిప్యూటీ సీఎం అంజాద్ భాష, మేయర్ సురేష్‌బాబు, కమిషనర్ జి. సూర్య సాయి ప్రవీణ్ చంద్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి ప్రసాద్, త్యాగరాజు, చెన్నయ్య, వినోద్ కుమార్, కె.బాబు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు నేటి నుంచి శిక్షణ

విశాలాంధ్ర -మైలవరం : మండలములో ఉన్న దాల్మియా సిమెంట్ పరిశ్రమ వారి దాల్మియా భారత్ ఫౌండేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యభివృద్ధి సంస్థ భాగస్వామ్యం తో యువతీ, యువకులకు దాల్మియా ఇన్స్టిట్యూట్ అఫ్ నాలెడ్జి స్కిల్ హార్నిసింగ్ నందు జమ్మలమడుగు పట్టణములోని ముద్దనూరు రోడ్డు లోని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో కంప్యూటర్ లో శిక్షణ, అసిస్టెంట్ ఎలక్ట్రీషన్ మరియు జనరల్ డ్యూటీ అసిస్టెంట్ కోర్స్ లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని దాల్మియా సిమెంట్ సియస్ఆర్ ప్రతినిధి రామరాజు మంగళవారం సాయంత్రం విలేఖరులకు తెలిపారు.పదవ తరగతి ఉత్తిర్ణత సాధించి 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలలోపు వయస్సు గలవారు అర్హులని అన్నారు. శిక్షణ పూర్తి అయినా వెంటనే ఉద్యోగఅవకాశం కూడా కల్పించడం జరుగుతుందని కాబట్టి నిరుద్యోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

నాడు-నేడు పనులలో నిర్లక్ష్యం సహించం:డిఈవో

విశాలాంధ్ర-రామసముద్రం: అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం మంగళవారం రామసముద్రం మండలం చంబకూరు హరిజనవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నాడు నేడు పనులను పరిశీలించారు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా నాడు నేడు పనులకు ఆటంకం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు ఎక్కడైనా ఎటువంటి సమస్య ఉన్న నిధులు లేని ఉన్న నా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానని చెప్పారు. ఇప్పటికే నిర్లక్ష్యంగా ఉన్న నాడు నేడు పాఠశాల ఉపాధ్యాయులు తక్షణం పనులు చేయాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని చెప్పారు కార్యక్రమంలో ఎంఈఓ హేమలత ఉపాధ్యాయులు వాసుదేవ రెడ్డి మురళీ తదితరులు పాల్గొన్నారు

వసతి గృహాలల్లో విద్యార్థుల సీట్లను పెంచాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి వసతి గృహాలలో విద్యార్థుల సీట్లను పెంచాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక రాజంపేట పట్టణంలోని ఏఐటీయుసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలు ప్రారంభం అవుతూనే అనేక మంది విద్యార్థులు వసతి గృహాల్లో సీట్ల కోసం వసతి గృహాల చుట్టూ తిరుగుతున్నారని అయితే సంక్షేమ అధికారులు మాత్రం ప్రభుత్వం కేటాయించిన సీట్లు పూర్తి అయిపోయాయని వారి దగ్గర నుండి అప్లికేషన్స్ తీసుకొని అవకాశం ఉండి సీట్లు వస్తే సమాచారం ఇస్తామని వెనక్కి పంపిస్తున్నారన్నారు. ఇప్పటికే పాఠశాలలు ప్రారంభమై వారం రోజులు పైబడి కావస్తోందని, జగనన్న విద్య కానుక పంపిణీ జరుగుతుందని, పాఠశాలలో తరగతులు కూడా నిర్వహిస్తున్నారని వసతి గృహాలల్లో మా పిల్లలకు సీట్లు రాకపోతే విద్యార్థుల పరిస్థితి ఏంటి అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. వెంటనే జిల్లా వ్యాప్తంగా ఉన్న వసతి గృహాలలో విద్యార్థుల సీట్లను పెంచి విద్యార్థులను చేర్పించుకోవాలని లేని పక్షంలో విద్యార్థులను, తల్లిదండ్రులను కలుపుకొని జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దినేష్, నాయకులు రవి, మనీ, రాకేష్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

బ్యాంకు మేనేజర్ పై చర్యలు తీసుకోవాలి:సీపీఐ

విశాలాంధ్ర-గాలివీడు: బ్యాంకు ఋణం మంజూరు చెయ్యమని అడిగిన పొదుపు మహిళా సంఘం సభ్యులతో దురుసుగా ప్రవర్తించిన ఏపిజిబి మేనేజర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనువాసులు డిమాండ్ చేశారు. మంగళవారం గాలివీడు మండలం గుండ్లచెరువు గ్రామంలో పర్యటించిన ఆయన బోయకొండమ్మ పొదుపు మహిళా సంఘం గ్రూపు సభ్యులతో చర్చించారు. పాత ఋణము రూ.2 లక్షల రూపాయలు పూర్తిగా చెల్లించినప్పటికీ కొత్త ఋణం ఇవ్వడానికి నిరాకరించిన మేనేజర్ గ్రూపు సభ్యులు మహిళలు అనే విచక్షణ కోల్పోయి దుర్భాషలాడుతూ మీరు పొదుపు కూడా కట్టుకోవడానికి వీల్లేదంటూ హుకుం జారీ చేస్తూ తమ పట్ల దురుసుగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సీపీఐ నాయకులు శ్రీనువాసులు మాట్లాడుతూ గ్రూపు రేటింగ్ సరిగ్గా లేదన్న కారణాన్ని సాకుగా చూపి లోను ఇవ్వకపోవడం సరికాదన్నారు. కనీసం పొదుపు కూడా కట్టుకోవడానికి వీల్లేదంటూ నియంతలా అల్టిమేటం జారీ చేస్తూ మహిళలను దూషించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే సదరు బ్యాంకు మేనేజర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఆధ్వర్యంలో బ్యాంకును ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు కృష్ణమూర్తి, స్థానికులు పాల్గొన్నారు.

తనూజను ప్రసంశించిన సీఎం

విశాలాంధ్ర-నందలూరు: ఇంటర్మీడియట్ నందు 984 సాధించిన నందలూరు బి సి గురుకుల పాఠశాల విద్యార్థిని తనూజను విజయవాడ నందు జరిగిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నట్లు పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ మౌనిక తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలు విద్యార్థిని తనూజపై ప్రశంసా జల్లులు కురిపిస్తున్నారు.

రాహుల్ గాంధీ నాయకత్వం రాష్టానికి అవసరం: రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు

విశాలాంధ్ర -రైల్వేకోడూరు: రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ నాయకత్వం ముఖ్యమని పిసిసి డెలిగేట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు లీలా శ్రీనివాస్ కొండేటి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఓబులవారిపల్లి మండలం పాపిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని జీవనజ్యోతి ఆనంద నిలయం వృద్ధాశ్రమంలో పిల్లల మధ్య కేకు కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. వృద్ధులకు వస్త్ర దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యానికి నియంతృత్వానికి అహింస వాదానికి సహనానికి అసహనానికి మధ్య సైద్యాంతిక పోరాటం జరుగుతుందన్నారు. దేశ సమగ్రత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. మతం పేరుతో దేశంలో విద్వేషాలను రెచ్చగొడుతూ, దేశ విచ్చిన్నానికి పాల్పడుతున్న బిజెపి కి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ దాసరి సుబ్రమణ్యం, నియోజకవర్గ నాయకులు బొమ్ము చంగయ్య, పృథ్వీ, తెల్లపాటి సత్యనారాయణ, ఉమ్మడి జిల్లాల సమత సైనిక్ దళ్ అధ్యక్షులు చౌడవరం సుబ్బనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పీలేరు: ఈనెల 27 తేదీ నుండి 30వ తేదీ వరకు గుంటూరు నగరంలో జరగబోయే ఏఐవైఎఫ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు టి ఎల్ వెంకటేష్ పిలుపునిచ్చారు. స్థానిక పీలేరు లోని వారి కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు వెయ్యి మంది ప్రతినిధులతో గుంటూరులో నాలుగు రోజులపాటు శిక్షణ తరగతులు జరుగుతాయని అందులో సైద్ధాంతిక, వైజ్ఞానిక ,రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతాయని వాటితోపాటు దేశంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చలు జరుగుతాయని సాంస్కృతిక కార్యక్రమాలకు సినీ కళాకారుడైన వందేమాతరం శ్రీనివాస్, గోరేటి వెంకన్న, నారాయణమూర్తి, బాబ్జి ,మాదాల రవి ,సుద్దాల అశోక్ తేజ, లాంటి కళాకారులు హాజరవుతారని కావున అధిక సంఖ్యలో యువతీ, యువకులు హాజరై ఈ రాష్ట్రస్థాయి యువజన, విద్య ,వైజ్ఞానిక, సాంస్కృతిక , శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్, రామకృష్ణ, ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ బాలికల ప్రధాన ఉపాధ్యాయురాలుగా కె.ఎస్.ఫౌజియా బేగం

విశాలాంధ్ర-పీలేరు:-పీలేరు లోని అయ్యప్ప రెడ్డి కాలనీలో ఉన్న జడ్పీ బాలికల ప్రధాన ఉపాధ్యాయురాలుగా కె.ఎస్. ఫౌజియా బేగంమంగళవారం భాధ్యతలు చేపట్టారు. ఇది వరకు గూడరేవుపల్లిలో హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న ఫౌజియా బేగం ను పీలేరు గర్ల్స్ హై స్కూల్ కు హెడ్మాస్టర్ గా నియమితు అయినట్లు ఆమె తెలిపారు. గతంలో పీలేరు జడ్పీ గర్ల్స్ హైస్కూల్లో పనిచేస్తున్న హెడ్మాస్టర్ జయమ్మ బదిలీపై కలికిరికి జడ్పీ గర్ల్స్ హై స్కూల్ నందు నియమితులయ్యారని ఆమె తెలిపారు. అలాగే గర్ల్స్ హై స్కూల్ నందు అడ్మిషన్లు జరుగుతున్నాయని మూడవ తరగతి నుంచి నుంచి ఆరో తరగతి వరకు అడ్మిషన్లు జరుగుతున్నాయని త్వరగా విద్యార్థులుఅడ్మిషన్లు చేసుకోవాలని ఆమె తెలిపారు.

విజన్ బిల్డింగ్ పైన శిక్షణ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : వెలుగు మండల సమాఖ్య కార్యాలయం నందు 32 గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు వారికి విజన్ బిల్డింగ్ పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు సంఘంలోకి రాక మునుపు వారి ఆర్థిక స్థితిగతులు యేవిధంగా ఉన్నాయి, ప్రస్తుతం సంఘాల్లో చేరిన తరువాత వాళ్ల పరిస్థితి ఏ విధంగా ఉన్నది మరియు రాబోవు ఐదు సంవత్సరాలలో వారు అనుకున్నటువంటి లక్ష్యాలను ఎలా చేరుకోవాలి అనే విషయంపై ఈరోజు నుండీ మూడు రోజులు పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమానికి గ్రామ సమైక్య పదాదికారులు మరియు వెలుగు సిబ్బంది హాజరవడం జరిగింది.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పేద, బడుగు బలహీను వర్గాల అభివృద్ధి కోసం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు కొనియాడారు. మంగళవారం రాఘవరాజుపురం గ్రామ సచివాలయ పరిదిలోని రాఘవరాజుపురం హరిజనవాడలో స్థానిక సర్పంచ్ ఆర్వీ రమణ ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలకరించి జగనన్న పథకాలకు సంబంధించిన బుక్ లెట్ అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. జగనన్న రుణం తీర్చుకోవాలని ఎమ్మెల్యే రెండు చేతులు జోడించి నమస్కరించి కోరారు. ఆర్వీ రమణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. తాహశీల్దారు బి.రామమోహన్, ఇఓపిఆర్డి సిహెచ్ నాగార్జునరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ ఎంపిటిసిలు బండారు మల్లికార్జున పందేటి జనార్ధన్ రాజు, ఉల్లగట్టుపోడు ఎంపిటిసి రాజా, బొజ్జావారిపల్లి ఉపసర్పంచ్ యూత్ వింగ్ కన్వీనర్ దాడిశెట్టి సిద్దూ, దామర్ల సిద్దయ్య, డివి రమణ, సింగమాల వినోద్ ఖన్నా, తాడి హరి, కరీముల్లా, ఆజాద్, కోటి, రామ్మూర్తి, చెన్నయ్య, సచివాలయ సిబ్బంది కన్వీనర్లు గృహ సారథులు, వాలంటీర్లు తదితరులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.

తిరుపతికి అంతర్జాతీయ విమాన సర్వీసులు పునరుద్ధరించాలి

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రికి బత్యాల లేఖ

విశాలాంధ్ర -రాజంపేట: తిరుపతి విమానాశ్రయానికి అంతర్జాతీయ విమాన సర్వీసులను పునరుద్ధరించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు మంగళవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్యకు, రాష్ట్ర పౌర విమానయాన శాఖ మంత్రి వి.కె సింగ్ కు లేఖ రాశారు. ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుపతి పట్టణానికి ప్రపంచ నలుమూలల నుంచి స్వామి దర్శనానికి విచ్చేస్తుంటారని, పర్యాటకులు ప్రస్తుతం ముంబై, బెంగళూరు, చెన్నై మరియు హైదరాబాద్ వంటి నగరాల విమానాశ్రయాలను ఆశ్రయించి అక్కడి నుంచి తిరుపతికి కష్టసాధ్యమైన ప్రయాణం చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. కడప, చిత్తూరు మరియు పొరుగు జిల్లాలలో అత్యధిక మంది జీవనోపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లి వస్తుంటారని, వీరు కూడా సుదూర నగరాలైన చెన్నై, ముంబై, బెంగళూరు, హైదరాబాదు వంటి విమానాశ్రయాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. 2017లో తిరుపతి విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా రూపొందించి నప్పటికీ అంతర్జాతీయంగా విమాన సర్వీసులు లేకపో వడం వలన విదేశీ పర్యాటకులతో పాటు స్వదేశీయులు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారని., పై విషయాలను సమగ్రంగా పరిశీ లించి తిరుపతిలో అంతర్జాతీయ పౌర విమానయాన సర్వీసులు పునరుద్ధరించాలని ఈ లేఖలో పేర్కొన్నారు.

సమర్థుడైన అధికారికి మంచి గుర్తింపు ఉంటుంది :డిఎస్పీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ ప్రజలతో, ఉన్నతాధికారులతో మంచి సంబంధాలు కలిగి ఉండే అధికారులకు శాఖాపరంగానూ, సమాజపరంగానూ మంచి గుర్తింపు ఉంటుందని రాజంపేట డిఎస్పీ వివిఎస్ కే చైతన్య పేర్కొన్నారు. సిఐ గా పనిచేస్తూ బదిలీ పై వెలుతున్న సిఐ ఎస్ విశ్వనాథరెడ్డి కు మంగళవారం మధ్యాహ్నం రాజ్ కన్వెన్షన్ లో కోడూరు పోలీసుల అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో డిఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ లో రెండు సంవత్సరాలు వివాదరహితునిగా, సమర్థుడైన అధికారిగా పనిచేశారని ప్రశంసించారు. ప్రజల మనస్తత్వం అర్ధం చేసుకుని పనిచేసే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సిఐ మాట్లాడుతూ రైల్వేకోడూరు లో పని చేసిన కాలాన్ని ఎప్పుడూ మరచిపోనని స్థానిక రాజకీయ నాయకులు, ప్రజలు, పాత్రికేయులు, అధికారులు, తోటి పోలీసు సిబ్బంది అందించిన సహకారాన్ని ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. వైసిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర యాదవ్ మాట్లాడుతూ సిఐ ఎస్ విశ్వనాథరెడ్డిది ఉన్నతమైన వ్యక్తిత్వమని ఆయన శాంతమూర్తి అని ప్రశంసించారు. నాగేంద్రయాదవ్ సిఐ దంపతులకు శాలువాకప్పి నిలువెత్తు పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ నాయకులు, అధికారులు, సిఐలు, ఎస్ఐలు, పోలీసులు సిఐ ఎస్ విశ్వనాథరెడ్డి పని తీరుపై ప్రశంసలు కురిపించారు. రాజంపేట కేంద్రంలోని సిఐలు, ఎస్ఐలు, కోడూరు సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐ లు, పోలీసులు, పాత్రికేయులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వేరుశనగ విత్తనాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్

విశాలాంధ్ర- రామాపురం: ఖరీఫ్ సీజన్లో వేరుశనగ విత్తనాలను రైతులు తమ పంట పొలాల్లో సాగు చేసుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ అన్నారు. మండలంలోని చిట్లు రు రైతు భరోసా కేంద్రంలో మంగళవారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ విత్తనాలను వేసే దగ్గర నుంచి పంట పూర్తి వరకు పంటపై సూచనలు సలహాలు రైతులకు తెలిపారు. విత్తన శుద్ధి గురించి కంచ పంట. ఎర్ర పంటల. ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. మరియు చిడ పిడ నివారణ గురించి రైతులకు వివరించారు. ప్రతి రైతు విధిగా మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని రైతులకు తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా సిబ్బంది మట్టినమోనని సేకరిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె వ్యవసాయ సహాయ సంచాలకులు జయ రాణి. మండల వ్యవసాయ అధికారిని నాగమణి. రైతు భరోసా సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

హత్య కేసులో యువకుడు అరెస్ట్

హత్య కేసులో మిస్టరీని చేదించిన పోలీసులు

డీఎస్పీ మహబూబ్ బాషా, సిఐ లింగప్ప

విశాలాంధ్ర -సుండుపల్లె : హత్య కేసులో మిస్టరీని ఛేదించి నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు సొంతమువారిపల్లి పంచాయతీ కొండలతూర్పు హత్యా కేసులో నిందితుడు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు డిఎస్పీ మహబూబాషా తెలిపారు. మండల పరిధిలోని కొండల తూర్పులో హత్యకు పాల్పడిన నిందితుడిని మంగళవారం సాయంత్రం సుండుపల్లె పోలీస్ స్టేషన్‌లో రాయచోటి డీఎస్పీ మహబూబ్ బాషా రూరల్ సీఐ లింగప్ప, ఎస్ఐ రామ కృష్ణా రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి మహబూబ్ బాషా మాట్లాడుతూ కొండలతూర్పు గ్రామానికి చెందిన చిన్నారెడ్డి గారి రమమాంజుల రెడ్డి, అతని భార్య మనోహరి ఈనెల 16 వతెది తమ పొలం వద్ద వున్న షెడ్డు ముందు నిద్రిస్తుండగా అదే గ్రామానికి చెందిన గుడిటి పవన్ కుమార్ బంగారు, నగదు చోరీలో భాగంగా కొడవలి, కారం పొడి తీసుకుని వెళ్లి వారిపై దాడి చేసి రామాంజుల రెడ్డి గొంతు నరికి, అతని భార్య పై దాడికి యత్నించారన్నారు. ఈ సందర్భంగా ఆమె కేకలు వేయడంతో పవన్ కుమార్ పారిపోయినట్లు తెలిపారు. ఈ సంఘటన విషయం తెలుసుకున్న రాయచోటి రూరల్ సీఐ లింగప్ప ఆరోజు అర్ధ రాత్రిలోనే సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని ఇందులో భాగంగా సి ఐ లింగప్ప, ఎస్ఐ రామకృష్ణారెడ్డిలు బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టి నిందితుడుని అరెస్ట్ చేసి అతను హత్యకు వినియోగించిన కొడవలిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు పవన్ కుమార్ విద్యుత్ తీగల, ద్విచక్ర వాహనం, బంగారు నగలు తస్కరణతో పాటు ఆలయాలు, ఇళ్లలో వివిధ చోరీలలో 11కేసులలో నిందితుడుగా ఉన్నాడన్నారు. జల్సాలలో భాగంగా మద్యం తాగడం, పేకాటలతో పాటు చెడు వ్యసనాలకు బానిసై దొంగ తనాలకు పాల్పడుతున్నాడని డిఎస్పి మహబూబ్ బాషా తెలిపారు. హత్య జరిగిన స్వల్ప సమయంలోనే నిందితుడిని అరెస్ట్ చేసిన సిఐ లింగప్ప, ఎస్ఐ రామకృష్ణారెడ్డిలను డీఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నర్సయ్య, బిడి నాయక్, కానిస్టేబుల్ ప్రవీణ్ పాల్గొన్నారు.

జన సంక్షేమమే జగనన్న సంకల్పం

విశాలాంధ్ర-రాయచోటి : జన సంక్షేమమే జగనన్న సంకల్పమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి మున్సిపల్ పరిధిలోని 21 సచివాలయ పరిధి 28 వ వార్డు, 29 వార్డులలో ఎంఎల్ఏ గడప గడపకు మన ప్రభుత్వం ను నిర్వహించారు. భట్టువీధి,శుక్రమియా వీధి, రంగీన్ షా వలీ చౌషన్ దర్గా వీధులు, నాదాన వీధి, న్యూ సీమ హెూటల్ వీధి, ట్రంక్ రోడ్డు, మేదర వీధి లలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి గడప గడప తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, స్థానిక కౌన్సిలర్లు మెహెజబీన్, అన్నా సలీం, సాదిక్ అలీమదనపల్లె పరిశీలకులు హబీబుల్లా ఖాన్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్, ఆసీఫ్ అలీ ఖాన్, కొలిమి ఛాన్ బాష, ఫయాజ్ అహమ్మద్, గౌస్ ఖాన్, అల్తాఫ్, రియాజ్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, జానం రవీంద్ర యాదవ్, కో ఆప్షన్ అయ్యవారు రెడ్డి,హజరత్ ఖాదర్ వలీ, పార్టీ అధికార ప్రతినిధి విజయ భాస్కర్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, రియాజుర్ రెహమాన్,మాజీ కో ఆప్షన్ జాఫర్ అలీ ఖాన్, సున్నా ఇర్షాద్, మూసా,సుప్రీం పైప్ ఫజులుల్ రెహమాన్,షిరిడీ సాయి మనోజ్ రెడ్డి, కొత్తపల్లె ఇంతియాజ్, నాదర్ బేగ్, జావీద్,అమీర్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి గుర్తింపు కోసం

ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

డిప్యూటీ డియంహెచ్ వో డాక్టర్ యం.మదుసూధనరెడ్డి

విశాలాంధ్ర - రాయచోటి : కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు కోసం జూన్ 26 నుండి జులై 16 వరకు జల్లెడ పట్టెటందుకు ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యం.మదుసూదన్ రెడ్డి సూచించారు. 19-06-2023 తేదీ మంగళవారం మధ్యాహ్నం యండపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ డి.శారద ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-మదనపల్లి రురల్: సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కేశప్ప హెచ్చరించారు. స్థానిక మదనపల్లి సబ్ డివిజనల్ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ఆర్ గంగాధర్ రావు ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు ఈరోజు మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్స్ అందరికీ కౌన్సిలింగ్ నిర్వహించారు. సబ్ డివిజన్ పరిధిలోని ప్రతి రౌడీషీటర్ పైన తాము నిఘాఉంచామని ఎవ్వరైనా చట్టాన్ని అతిక్రమించి సెటిల్మెంట్లు మరియు దందాలకు పాల్పడిన వారిపై పీడి చట్టాన్ని ప్రయోగిస్తామని మరియు జిల్లా బహిష్కరణ కూడా తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ సత్యనారాయణ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివాంజనేయులు సబ్‌డివిజన్ పరిధిలోనిఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా సదస్సును విజయవంతం చేయండి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-మదనపల్లి: కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ బుధవారం మదనపల్లి రెడ్డి భవన్ లో ఏఐటీయూసీ జిల్లా సమితి ఆధ్వర్యంలో జరిగే జిల్లా స్థాయి సదస్సు ను జయప్రదం చేయాలని మదనపల్లి పట్టణ కార్యదర్శి దేవ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 78 మున్సిపాలిటీలు 17 కార్పొరేషన్లో 32 నగర పంచాయతీలు పనిచేస్తున్న పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, కార్మికులని రెగ్యులర్ చేస్తానని వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్రలో హామీ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సురేష్ కుమార్, ఇంద్రాణి, వరప్రసాద్, గోపాల్ వాసు.వంశీ. తదితరులు పాల్గొన్నారు.

యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని మన్నూరు లో గల తోట కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ప్రముఖ పారిశ్రామికవేత్త సాయి లోకేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశానుసారం తోట కళ్యాణమంటపంలో బుధవారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు యోగ శిబిరం నిర్వహించడం జరుగుతుందని., ఈ యోగ శిబిరానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు కుల, మతాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రామసముద్రం ఎంఈఓ-2 గా ఆంజనేయులు

విశాలాంధ్ర-రామసముద్రం : ఎంఈఓ 2 గా ఆంజనేయులు మంగళవారం ఎంఆర్సి కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. మండల విద్యాశాఖ అధికారి హేమలత ఎస్టియు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు, . ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల అధ్యక్షులు అయూబ్ ఖాన్ ,రాష్ట్ర నాయకులు కడియాల మురళి మండల ప్రధాన కార్యదర్శి రమాదేవిఆర్థిక కార్యదర్శి సురేష్ సిపిఎస్ కన్వీనర్ శంకర్ మనోహర, ప్రకాష్ రెడ్డి, చెంగలరాయచారి , శ్రీరాములు రెడ్డి, జగన్నాథ్ రెడ్డి , పాల్గొన్నారు.

రెండవ ఎంఈఓగా అనంత కృష్ణ

విశాలాంధ్ర-నందలూరు: నందలూరు మండలానికి ఎంఈఓ టు గా అనంత కృష్ణ నూతనంగా ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. చిట్వేల్ మండలం అనంతరాజు పల్లె ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ పదోన్నతి పై ఎంఈఓగా ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. దీంతో మంగళవారం నాగిరెడ్డి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ఎంఈఓ గంగిరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, యూనియన్ నాయకులు అనంతకృష్ణను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఈఓ గంగిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి కొరకు ప్రభుత్వం రెండవ ఎంఈఓ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎంఈఓ టు అనంత కృష్ణ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ యూనియన్ నాయకులు అల్లం అశోక్ కుమార్, రమేష్ బాబు, అలీ ఖాన్, మోహన్ రాజు, లీలా కృష్ణ, హరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ప్రమాదంలో మహిళలకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఆర్టీసీ బస్సు వెనుక చక్రము కిందపడి ఓ మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది రొంపిచర్ల మండలం మల్లెల వారి పల్లికి చెందిన ఉత్తన్న భార్య కృష్ణమ్మ (65) సొంత పనులపై పీలేరుకు వచ్చి తిరుగు ముఖం స్వగ్రామంకు వెళుతున్న క్రమంలో ఆర్టిసి బస్టాండ్ బస్ స్టాపింగ్ పాయింట్ వద్ద మహిళపై పీలేరు నుండి పించాకు వెళ్ళు పల్లె వెలుగు బస్సు దూసుకువెళ్ళడంతో వెనుక చక్రాల కింద పడి మహిళ నడుము భాగం పూర్తిగా దెబ్బతిని గాయం అయింది. స్థానికులు పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు తిరుపతికి తీసుకెళ్లారు ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కెవిపల్లి ఇంచార్జి ఎంపీడీఓగా ఉపేంద్ర రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు:-కెవిపల్లి ఇంచార్జి ఎంపీడీఓగాఉపేంద్ర రెడ్డి మంగళవారం భాధ్యతలు చేపట్టారు. ఇదే కెవి పల్లి మండలంలో ఈఓ అర్ డి గాపనిచేస్తున్న లతీఫఖాన్ కలకడ మండలానికి బదిలీ కావడం జరిగినది. ఈ సందర్భంగా కెవి పల్లి మండలం ఎంపిపి ఈశ్వరమ్మ భర్త మల్లికార్జున,ప్రతాప్ రెడ్డి,మల్లికార్జున రెడ్డి, పవన్ కుమార్, నటరాజ్ పంచాయతి సెక్రటరీ దేవేంద్రతో పాటు పలువురు అధికారులు లతిఫ్ ఖాన్ ను ఘనంగా సత్కారం చేయడం జరిగనది, అనంతరం ఈసందర్భంగా పీలేరు మండల ఈఓఅర్ డి గాపనిచేస్తున్న ఉపేంద్ర రెడ్డి ని సాధారంగా ఆహ్వానించి కెవి పల్లి మండల ఇంచార్జి ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించడంతో ఆయనకు కెవి.పల్లి మండల పరిషత్ సిబ్బంది,ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

కుష్టు వ్యాధి సర్వే విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-నందలూరు: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 26 నుంచి మూడు వారాల వరకు జరిగే లేప్రోసి కేస్ డిటెక్షన్ కాంపెయిన్ (కుష్టు వ్యాధిగ్రస్తుల సర్వే) విజయవంతం చేయాలని మండల వైద్యాధికారులు డాక్టర్ సృజన, డాక్టర్ చంద్ర శేఖర్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు లక్షణాలు ఉన్న వారిని ముందే గుర్తించి వైద్యం అందించాలని, కుష్టు అనేది అంటువ్యాధి కాదని, అది ఒక దీర్ఘ కాలిక వ్యాధి కావున లక్షణాలు నిదానంగా వస్తాయని, సర్వే లో ముందుగా గుర్తించడం వల్ల వ్యాధి లక్షణాలు ముదరకుండా ముందే చికిత్స చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్, శంకరి, సునీల్, ఎంఎల్ హెచ్ పి లు, ఏ న్ ఎం లు, ఆశాలు, వాలంటీర్స్ పాల్గొన్నారు.

పశు భీమా పై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-సుండుపల్లె : పశు భీమా పథకం పై రైతులకు అవగాహన కల్పించాలని పశు సంవర్ధక శాఖ రాయచోటి డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు నాయుడు, సుండుపల్లి అసిస్టెంట్ డైరెక్టర్ విజయకుమార్ పశు వైద్య సిబ్బందికి సూచించారు. సుండుపల్లెలోని పశు వైద్య సహాయ సంచాలకుల కార్యాలయంలో సుండు పల్లె, వీరబల్లే మండలాల పశు వైద్య సిబ్బంది, రైతులకు పశు భీమా పథకంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ పాడి పశువులు, గొర్రెలు, మేకల వంటి పశు జాతికి చెందిన అన్నింటికీ రైతులు రుసుము చెల్లించి నమోదు చేసుకోవాలని తెలిపారు. వాతావరణ ప్రభావ పిడుగులు, వ్యాధుల వలన జరిగే పశు నష్టాలను భీమా ద్వారా పొందే అవకాశం వుందని గ్రామాలలో రైతులకు వివరించాలని ఏడి విజయ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లె, వీరబల్లే మండలాల పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర-రామసముద్రం: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎస్సై చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం మండలంలోని చెంబకూరు బస్టాండ్ లో, ఎస్సై చంద్రశేఖర్ సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహ కల్పించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, సైబర్ నేరాల పై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ,మొబైల్ ఫోన్లకు వచ్చే అపరిచిత కాల్స్ ను నమ్మొద్దని, మీ ఫోన్లకు వచ్చే ఓ టి పి లను ఇతరులకు పంపకండి అని అన్నారు. అలాగే పిల్లలకు మొబైల్ ఫోన్స్ ఇవ్వకూడదని హెచ్చరించారు. మండలంలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ విచ్చలవిడిగా అమ్ముతున్నట్ల సమాచారం ఉన్నట్లు సమాచారం తెలిసినది అని, అలా ఎవరైనా సరఫరా చేసినట్లు తెలిస్తే మాకు తెలియచెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గెంగిరెడ్డి, సచివాలయ ఉమెన్ పోలీస్ రేవతి, కానిస్టేబుళ్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

యువత భవిష్యత్తు నారా లోకేష్ తోనే సాధ్యం: టిడిపి

విశాలాంధ్ర-రాయచోటి: యువత భవిష్యత్తు నారా లోకేష్ బాబుతోనే సాధ్యమని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ బాబు యువగలం పాదయాత్రకు ప్రజలు తండోపతండాలుగా వచ్చి ఆశీర్వదిస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో భూగర్భంలో కలుపుతామని చెబుతున్నారన్నారు. మహిళలు హారతులతో తిలకం దిద్ది స్వాగతం పలుకుతున్నారని అన్నారు. మహిళలు కూడా ఈ ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దింపుతామని జగన్మోహన్ రెడ్డి మహిళలకు పూర్తిగా మోసం చేశాడని వారి బాధను లోకేష్ ఎదుట విన్నవిస్తున్నారు అన్నారు. చాలామంది విద్యుత్ చార్జీలు పెంచడం వల్ల ఒకపక్క నిత్యవసర సరుకులు ధరలు గుండు సూది నుండి ఇంటికి అవసరమయ్యే వస్తువులన్నీ పెంచడం వల్ల కుటుంబ పోషణ భారము చాలా కష్టంగా ఉన్నదని కంటతడి పెట్టారు. వెంకటగిరి నియోజకవర్గంలో ప్రజలు భారీగా వచ్చి యువగలం పాదయాత్రను బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.

మామిడి తోటల్లో కొమ్మల కత్తిరింపులు తప్పనిసరి

విశాలాంధ్ర -సుండుపల్లె : మామిడి కాయల కోత తర్వాత మామిడి తోటల్లో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల పైన జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి.రవిచంద్రబాబు సుండుపల్లి మండలం ముడంపాడు పంచాయతీ రైతు భరోసా కేంద్రంలో మామిడి తోటలలో కొమ్మలను ఎలా కత్తిరించాలి, ఎటువంటి ఎరువులు వేయాలి, అనే దానిపైన రైతులకు డెమో చేసి చూపించడం జరిగింది. నాణ్యమైన దిగుబడి రావాలంటే మామిడి తోటల్లో కొమ్మలు కత్తిరింపులు తప్పనిసరిఅని ఎటువంటి కొమ్మలను కత్తిరించాలి అనేది ఉద్యాన శాఖ అధికారి గారి మాటల్లో క్రింది విధంగా వివరించడం జరిగింది. కాయలు కోసిన తర్వాత 7 నుంచి పది రోజులు చెట్లకు విశ్రాంతి నిచ్చి జూలై 30లోగా కొమ్మల కత్తిరింపులు చేయాలి. అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలు ఎండిన కొమ్మలు పూర్తిగా కత్తిరించి తొలగించాలి. గుబురుగా పెరిగిన చెట్లలో సూర్యరశ్మి, గాలి లోపలికి ప్రసరించేలా తలపైన కొమ్మలను కత్తిరించాలి. అదేవిధంగా తూర్పు, పడమర దిక్కులలో కూడా కొమ్మలను కత్తిరించి గుగురుగా లేకుండా సూర్య రశ్మి, గాలి చెట్ల లోపలికి చేరేలా చేయాలి. కాయల కోత తర్వాత తోటలలో పడి ఉన్న టెంకలను ఎండు పుల్లలను ఏరి కాల్చివేయాలి. అదేవిధంగా చీడపీడలు ఆశించిన కొమ్మలను కత్తిరింపులు చేయాలి.కొమ్మల కత్తిరింపులు చేసిన వెంటనే కోసిన పెద్ద కొమ్మలు భాగానికి బోర్డు పేస్టు పూయాలి. అదేవిధంగా చెట్లు పూర్తిగా తడిచేలాగా మూడు గ్రాముల కాపరు ఆక్సి క్లోరైడ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. కత్తిరింపులు తర్వాత చెట్ల వయసును బట్టి ఎరువులు వేయాలి. ఎరువులను చెట్ల మొదలుకు నాలుగు నుంచి ఐదు అడుగుల దూరంలో చేసిన గాడిలో వేసి మట్టిలో కలిపి నీరు పారించాలి.ప్రతి మామిడి రైతు డ్రిప్ పద్ధతిని ఏర్పాటు చేసుకోవాలి.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి ఎస్.వనిత, సచివాలయ సిబ్బంది ప్రశాంతి, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థినీ విద్యార్థులు సత్ప్రవర్తనతో. మెలగాలి

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: క్రమశిక్షణతో సత్ప్రవర్తనతో జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని మదనపల్లి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ మురళీకృష్ణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఐపీఎస్ వారి ఉత్తర్వుల మేరకు ఈరోజు మదనపల్లి పట్టణంలోని శ్రీకృష్ణారెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాలలో అవేర్నెస్ ఆన్ యాంటీ డ్రగ్ అండ్ సైబర్ అవేర్నెస్ అనే సెమినార్ లో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.మన భారతదేశానికి నిజమైన సంపద యువతేనని మన శత్రు దేశాలు యువతని నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతో మాదకద్రవ్యాలను మన దేశంలోనికి ప్రవేశపెడుతున్నాయని శత్రు దేశాల దుష్టపన్నాగాలను తిప్పుకొట్టేందుకు యువత అప్రమత్తంగా ఉండాలని మాదకద్రవ్యాల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కఠిన వైఖరి అవలంబిస్తున్నాయని ఎవరైనా మాదకద్రవ్యాలు డ్రగ్స్ కొనినా అమ్మిన వారి పైన కఠిన చర్యలు తప్పవని.ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు జీవితం చాలా విలువైనదని మాదకద్రవ్యాలు వినియోగం వల్ల మనిషి విచక్షణారహితంగా ప్రవర్తించటం వల్ల వారి కుటుంబాలు చాలా వరకు నాశనమవుతున్నాయని తగు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.మారుతున్న కాలాన్ని బట్టి కూడా సైబర్ నేరస్తులు ఇప్పటికీ పలు రకాల లింకులతో మోసం చేస్తున్నారని నకిలీ మెసేజ్ల పట్ల నకిలీ లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా ఫోన్ చేసిన ఓటీపీ గాని వ్యక్తిగత వివరాలు చెప్పరాదని సైబర్ నేరగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలని అనుకోకుండా ఏదైనా సైబర్ క్రైమ్ మోసానికి గురైతే వెంటనే 1930 కి కాల్ చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ ఎస్ఐ శ్రీ సుబ్బారెడ్డి కళాశాల కరస్పాండెంట్ కృష్ణారెడ్డి అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువు

- మూడేళ్లలో 29 వేలకు మందికి పైగా మహిళలు అదృశ్యం
- వైసీపీ పాలన నుండి విముక్తి కోసం పవన్ కళ్యాణ్ పోరాటం
- జనసేన నాయకులు మైపోర్స్ మహేష్

విశాలాంధ్ర-మదనపల్లి: రాష్ట్రంలో మూడేళ్ల కాలంతో కేంద్ర ప్రభుత్వ గణాంకాలు ప్రకారం 29 వేల మందికి పైగా మహిళా మిస్సింగ్ కేసులు నమోదు కావడం జరిగిందని, దీంతో రాష్ట్రంలో మహిళలకు భద్రత కొరవడిందని జనసేన నాయకులు మై ఫోర్స్ మహేష్ ఆరోపించారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మైఫోర్స్ మహేష్ మాట్లాడారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో వీర మహిళలు మల్లిక, సునీత, జనసైనికులు సందీప్, శ్రీనాథ్, రమణ, బాషా, షమి, దేవా, ఆసిఫ్ రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ వైసీపీ దుర్మార్గపు పాలన నుండి ప్రజలకు విముక్తి కలిగించడం కోసమే జనసేనాని పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ద్వారా పోరాటం మొదలు పెట్టారని వివరించారు. రాష్ట్రంలో వైసీపీ పోవాలని జనసేని పవన్ కళ్యాణ్ బలంగా పనిచేస్తున్నారని, పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చేయడం కోసం ప్రజలు ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. వైసీపీ ఎమ్మెల్యేలు గడప గడప కార్యక్రమంలో ప్రజలు సమస్యలపై ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేదిస్తున్నారని, దాడులు చేస్తున్నారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ వారహి యాత్ర చేపట్టగానే అధికార పార్టీ మంత్రులు, శాసనసభ్యులు ఎదురు దాడికి దిగుతూ, విమర్శలు చేస్తుండటంపై నిప్పులు చెరిగారు. ఇందుకు తగిన సమయంలో ప్రజలే గుణపాటం చెబుతారని హెచ్చరించారు. గడిచిన 14 సంవత్సరాల నుండి ప్రజల సమస్యలుపై జనసేనాని పవన్ కళ్యాణ్ పోరాటం చేస్తున్నారని అన్నారు. తన రాజకీయ ప్రయాణంలో తాను సిఎం పదవి చేపట్టడానికి ఎప్పుడో సిద్ధమని పవన్ కళ్యాణ్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. వైకాపా ముఖ్యమంత్రి తన సొంత కుటుంబానికి న్యాయం చేయలేక పోయారని ఇక రాష్ట్రానికి ఏమి న్యాయం చేస్తారని ఏద్దేవా చేశారు. జనసేన పార్టీ వీర మహిళ సునీత మాట్లాడుతూ జనసేన పార్టీలో మహిళలకు గౌరవం వుందని, జనసేన పార్టీ వీర మహిళ అయినందుకు గర్వంగా వుందన్నారు. పవర్ స్టార్, సిఎం, సిఎం అని కేకలు వేయడం ఆపి పార్టీ బలోపేతం కోసం పని చేయాలని, జగన్మోహన్ రెడ్డి దిగిపోవాలి, పవన్ కళ్యాణ్ సిఎం కావాలనే నినాదంతో గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేద్దామని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విమర్శించే వారు నోరు అదుపులోకి పెట్టుకుంటే మంచిదని జనసేన వీర మహిళ మల్లిక హెచ్చరించారు. మీకు ప్రజలు గేటు పాస్ ఇచ్చి సాగనంపడానికి సిద్ధంగా వున్నారని అన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బికొత్తకోట: టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను బి.కొత్తకోటలో మంగళవారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నారా భువనేశ్వరి జన్మదినం పురస్కరించుకుని స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ తర్వాత కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా పర్వీన్ తాజ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ గా నారా భువనేశ్వరి వేల కుటుంబాల జీవితాల్లో మనసున్న మనిషిగామంచి తల్లిగా వెలుగులు నింపుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటూ అసమాన సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. హెరిటేజ్ సంస్థను విజయపతంలో నడిపి వ్యాపార రంగంలో నారా భువనేశ్వరి మహిళలకు ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. అమరావతి సృష్టికర్త నారా చంద్రబాబు నాయుడు సతీమణిగా, గృహిణిగా, బాధ్యతలను నిర్వహిస్తూనే చంద్రబాబు విజయానికి ఎంతో సహకారం అందిస్తున్నదని ఆమె తెలిపారు. అలాగే భావితరాల యువనాయకుడు లోకేష్ ఉన్నతంగా ఎదగడం లో తల్లిగా భువనేశ్వరి పాత్ర కీలకమైందన్నారు. ఎన్టీఆర్ కుమార్తెగా, చంద్రబాబు భార్యగా, నారా లోకేష్ కు తల్లిగా, వ్యాపారవేత్తగా, సమాజ సేవకురాలిగా, మహిళలందరికీ ఆదర్శమని కొనియాడారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చావిడి కిట్టన్న, మదర్ సాబ్ ,నామాల పల్లి శంకర, సుబ్బమ్మ, ప్రభావతి, రెడ్డమ్మ, శంకర నాయుడు, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

అమానుష దాడి ఘటనపై హత్య నేరం కేసు..

- ఆది రామమూర్తి ఘటనపై స్పందించిన పోలీసులు..
- దాడికి పాల్పడ్డ ఐదుగురు అరెస్ట్..
- దాడికి పాల్పడ్డ వారు మైనర్ల కావడంతో తిరుపతి జువైనల్ హోంకు నిందితులు

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లి శివార్లలో మూడు రోజుల క్రితం స్థానిక గౌతమి నగర్ లో కాపురం ఉంటున్న విద్యార్థి ఆది రామమూర్తిని బర్త్డే పార్టీ కని సిటిఎంకు తీసుకెళ్లి స్నేహితులే కసాయిలుగా వ్యవహరించి అమానుషంగా దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. ఈ వ్యవహారం వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో డిఎస్పీ కేశప్ప ఆదేశాలతో రూరల్ పోలీసులు ఎట్టికేలకు స్పందించారు. సీఐ సత్యనారాయణ, ఎస్సైలు వెంకటేష్, సుధాకర్ లు రామారావు కాలనీకి చెందిన ప్రవీణ్, చింటు, చందు లతో పాటు నౌషాద్, నాని లను మంగళవారం అరెస్టు చేసి జూలై నెల తిరుపతి కోర్టుకు తరలించనున్నట్లు తెలిపారు. నేరాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు.

ఉర్దూ భాష మాధుర్యాన్ని ఆస్వాదించాలి

రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ కు సన్మానం

విశాలాంధ్ర-పీలేరు: భారతదేశంలో పుట్టి ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన ఉర్దూ భాష మాధుర్యాన్ని ప్రతి ఒక్కరూ ఆస్వాదించాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ ఎస్. అబ్దుల్ కలీమ్ అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కలీమ్ మాట్లాడుతూ తెలుగు భాష వలె ఉర్దూ కూడా ఎంతో మధురమైనదని, భాషలకు కులాలు, మతాలు ఉండవని అన్నారు. భాష ఏదైనా దానిని ప్రేమించాలని , అప్పుడే భాష పై పట్టు ఏర్పడుతుందన్నారు. భాష పై పట్టు కలిగి ఉన్నప్పుడు అందులోని మాధుర్యాన్ని, తియ్యదనాన్ని ఆస్వాదించేందుకు వీలు కలుగుతుందన్నారు. భాష పై పట్టు కలిగి ఉన్నప్పుడే సామాజిక అంశాలపై అవగాహన ఏర్పడుతుందని , లోకజ్ఞానాన్ని పెంచుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ మాతృభాష పట్ల ప్రేమను కనబరచాలని, మాతృభాషను ప్రేమించినప్పుడు ఇతర భాషల అవగాహన సులభతరం అవుతుందన్నారు. రాష్ట్రంలో ఉర్దూ భాషాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని, ఇందులో భాగంగానే ఉర్దూను రెండో అధికార భాషగా అమలు చేస్తున్నట్లు తెలిపారు . ఉర్దూ అకాడమీ సేవలను మరింత విస్తృతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఖాద్రి, ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి , ఉపాధ్యాయులు అయ్యాజ్, రోషన్ జమీర్ , అలీ ఖాన్ ,శంకరప్ప , నవాజియా బేగం , కరీముల్లా, మెహతాజ్ , గుల్జార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ ప్రజా నాయకుడు ఎంఎల్ఏ రఘురామిరెడ్డి

- ఉమ్మడి కడప జిల్లాలో పార్టీకి పెద్దదిక్కు...
- మూడుతరాల ప్రజా సారధి పుస్తక ఆవిష్కరణలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర - రాయచోటి : ఆదర్శ ప్రజా నాయకుడు మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అని వైసిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మైదుకూరు ఎంఎల్ఏ రఘురామిరెడ్డి జన్మదినం సందర్భంగా కడప రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి తవ్వా వెంకటయ్య రచించిన శ్రీ రఘురాముడి జీవన చిత్రం మూడు తరాల ప్రజా సారధి పుస్తక ఆవిష్కరణలో ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి, కడప జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు, మేయర్ సురేష్, ఎమ్మెల్యే లు కొరముట్ల శ్రీనివాసులు, సుధీర్ రెడ్డి సుధా రాణి, రాచమల్లు ప్రసాద్ రెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ రామచంద్రా రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సహలదరులు తిరుపాల్ రెడ్డి, ఉద్యాన శాఖ సలహాదారులు ప్రసాద్ రెడ్డిలతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎంఎల్ఏ రఘురామిరెడ్డి ద్వారా రాజకీయాలలో కష్ట సుఖాలు తెలుసుకున్నామన్నారు. మంచి మనసున్న వ్యక్తి జీవిత చరిత్ర రచించడం గొప్ప విషయమన్నారు. పెద్దవారైనా తమతో సన్నిహితంగా ఉంటూ స్ఫూర్తిగా ఉన్నారన్నారు.తన తండ్రి మోహన్ రెడ్డికి సహచరుడన్నారు. ఉమ్మడి జిల్లాలో పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్నారన్నారు. ఓర్పు సహనం ఆయన నుంచి నేర్చుకోవాలన్నారు.పుస్తక రచనకు అర్హుడన్నారు. అన్నింటిలోనూ పెద్దవారైనా మాలాంటి వారితో చాలా సన్నిహితంగా ఉంటారన్నారు.

ఆయిల్ మిల్ అక్రమ కట్టడాలు ఆపడం కంటి తుడుపు చర్య

-ఆయిల్ మిల్ కు సంబంధించిన 65 ఎకరాలు భూమి వెలికి తీయండి
- ఐదు నుండి పది కోట్ల రూపాయలు చేతులు మారాయి
- రైతులిచ్చిన భూములు వారికే చెందాలి
- ఇది ఆరంభం మాత్రమే
- ప్రభుత్వ భూములు రెవెన్యూశాఖ అధికారులు కంటికి రెప్పలా కాపాడాలి
- టిడిపి ఆధ్వర్యంలో పోరాటం ఆగదు
- విలేకర్ల సమావేశంలో టీడీపీ జాతీయ నేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణ శివారు ఆయిల్ మిల్ కర్మాగారం భూమి ఆక్రమణకు గురైందని స్పందించిన అన్నమయ్యజిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ స్పందించి అక్రమ నిర్మాణాలు ఆపేయండి అంటూ పీలేరు తహసీల్దార్ ధనుంజేయ ను ఆదేశించడం కేవలం కంటితుడుపు చర్య మాత్రమేనని తెలుగు దేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.ఆయన మంగళవారం పీలేరు పట్టణం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ పీలేరు పట్టణ శివారు భూకబ్జాలపై జేసీ సోమవారం పీలేరులో ఆయిల్ మిల్ లో అక్రమ నిర్మాణాలు ఆపాలని సోమవారం అధికారులను సూచించడంపై కిషోర్ కుమార్ రెడ్డి స్పందించారు.గతంలో కూడా పీలేరుపట్టణం, పట్టణశివారు, గూడరేవుపల్లి, దొడ్డిపల్లి, బోడుమల్లువారిపల్లి, ఎర్రగుంట్లపల్లి తదితర గ్రామాల్లో కోట్లు విలువైన భూములు అధికారపార్టీ నాయకులు కబ్జాలకు పాల్పడుతుంటే ఉమ్మడి చిత్తూరుజిల్లా కలెక్టర్,లోకాయుక్త ఫిర్యాదు చేశామని అప్పటి కలెక్టర్ రెవెన్యూశాఖ అధికారులను కమిటీలు వేసి భూ సర్వేచేసి భూ ఆక్రమణ జరిగింది నిజమేనని వాస్తవాల్ని వెలికితీశారు.అప్పటి మదనపల్లి సబ్ కలెక్టర్ జహ్నవి నివేదిక తయారుచేసి కిందిస్థాయి అధికారులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆక్రమణలకు గురైన భూముల్లో సర్వే నెంబర్లు కనబరిచి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారవి అది కబ్జాదారులు రాత్రికిరాత్రే పీకి పారేశారు. స్థానికఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పీలేరులో జరిగిన భూ ఆక్రమణలపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికు ఉత్తరం రాసి ఎంక్వయిరీ చేయాలని స్వయంగా అసెంబ్లీలో లేవనెత్తారు ఇప్పుడు అవన్నీ ఏమయ్యాయని కిషోర్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.అందులోభాగంగా లోకాయుక్త కూడా పీలేరు పరిసరాల్లో పర్యటించి భూ ఆక్రమణలు జరిగింది నిజమేనని నిగ్గుతేల్చారు.అయితే సబ్ కలెక్టర్ ఇచ్చిన నివేదిక ప్రకారం పీలేరు పట్టణ శివారుల్లో భారీగా పోలీస్ బందోబస్తు తో రంగంలోకి దిగిన రెవెన్యూశాఖ సిబ్బంది జెసిబిలతో రెండు మూడుచోట్ల అక్రమాలు తొలగించే క్రమంలో వైసీపీ నాయకులు అడ్డు తగలడంతో నామమాత్రంగా నిలిపివేశారు.కొద్ది రోజుల తర్వాత యథారాజా,తథా ప్రజా అన్నట్లు మళ్ళీ ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు మొదలు పెట్టారు. రెవెన్యూశాఖ అధికారులు చేపట్టిన అక్రమ తొలగింపులు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న సామెతను తలపిస్తుందని అన్నారు.ఆయిల్ సీడ్స్ కు సంబంధించిన 65ఎకరాల భూమిని రెవెన్యూశాఖ అధికారులు వెలికితీయాలని టీడీపీ జాతీయనేత కిషోర్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.ఆయిల్ సీడ్స్ అక్రమ కట్టడాల్లో సుమారు ఐదు నుండి పదికోట్ల రూపాయలు చేతులు మారాయని,లేదంటే ఎంపీ,ఎమ్మెల్యే లుఎందుకు ప్రశ్నించడం లేదని కిషోర్ కుమార్ రెడ్డి ఆరోపించారు.అప్పట్లో పీలేరుకు చెందిన రైతులు ప్రభుత్వానికి 65 ఎకరాలభూమిని ఉచితంగా ఇచ్చారని ఎవరైతే భూమి ఇచ్చారో ఆభూమి వారికే చెందాలని ఇది మా ప్రధానమైన డిమాండ్ అన్నారు.ఇంతటితో మా పోరాటం ఆగదని ఇది కేవలం ఆరంభం మాత్రమేననిఅన్నారు.ప్రభుత్వ భూములు రెవెన్యూశాఖ అధికారులు కంటికి రెప్పలా కాపాడే బాధ్యత రెవెన్యూ అధికారులపై

ఉందని అన్నారు.ఆయిల్ సీడ్స్,కు ప్రభుత్వ భూముల ఇన్ఫర్మేషన్ మొత్తం మాదగ్గర ఉందని తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే ఎవరైతే బోకస్ పట్టాలు,ఎంజాయ్ మెంట్ సర్టిఫికెట్ ఇచ్చారోఎవ్వరినీ వదిలిపెట్టమని అందరికి కోర్టుకు లాగడం ఖాయమని హెచ్చరించారు.పీలేరు పరిసరాల్లో జరుగుతున్న భూ అక్రమాలపై తెలుగు దేశంపార్టీ పెద్దఎత్తున పోరాటం చేస్తుందని ఇవన్నీప్రజల్లోకి తీసుకో పోతామని అన్నారు.ఈకార్యక్రమంలో ముఖ్యఅతిధిగా తెలుగుదేశంపార్టీ పుంగనూ రు నియోజక వర్గఇంచార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి తోపాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

స్పర్శ లేని మచ్చలు కుష్ఠు కావచ్చు

- డాక్టర్ రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: కుష్ఠు వ్యాధి చిహ్నములు, లక్షణాల, కోసం స్వీయ పరీక్షలు నిర్వహించుకునే అవగాహన ప్రతి ఒక్కరికి కలిగి ఉండాలని డాక్టర్ రమేష్ రెడ్డి తెలిపారు.మంగళవారం పి.హెచ్.సి. తలుపుల ప్రధాన వైద్యాధికారి డాక్టర్, రమేష్ రెడ్డి అధ్యక్షతన ఎల్.సి.డి.సి(గృహ సర్వేలో కుష్ఠు వ్యాధులను కనుగొనే) ఒకరోజు శిక్షణా కార్యక్రమం, నిర్వహించారు.అందురు ఏ.ఎన్.ఎం. లు, సి.హెచ్.ఓ, ఎం.ఎల్.హెచ్.పి లు, ఆశ కార్యకర్తలు లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలుపుల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ వివరిస్తూ, చర్మంపై స్పర్శ లేని రాగి, ఎరుపు రంగు మచ్చలు, నొప్పితో కూడిన నరములు, కండరాలలో బలహీనత, తిమ్మిర్లు, చర్మంపై బుడిపేలు రూపంలో ఉన్న మచ్చలు , కుష్ఠి వ్యాధిగా అనుమా నించి,దగ్గర్లోని పీ. హెచ్.సి.కి వ్యాధి నిర్ధారణ నిమిత్తం పంపాలని,వ్యాధి తొలి దశలోనే కుష్ఠుగా నిర్ధారించినచో, బలమైన ఉచిత (యం.డి.టి)మందులు ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చునని,ఈ కార్యక్రమం 26వ తేదీ నుండి 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగునని సర్వే కార్యక్రమం జయప్రదం చేయాలని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటరు కొండయ్య, పర్యవేక్షకులు కృష్ణయ్య, కుసుమ, ఏఎన్ఎంలు, సిహెచ్ ఓ, యం.యల్.హెచ్.ఓ.లు, ఆశా కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉద్యాన శాఖ చీని, నిమ్మ మొక్కలు..

విశాలాంధ్ర-పీలేరు: అన్నమయ్య జిల్లా ఉద్యాన శాఖ వారి ఆధ్వర్యంలో శాస్త్రీయ పద్ధతిలో రైల్వే కోడూరు లోని ఉద్యాన శాఖ పరిశోధనా స్థానంలో చీని, బాలాజీ నిమ్మ మొక్కలు అభివృద్ధి పరిచి రైతులకు అందుబాటులో ఉంచారని వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బోధిషా వలి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు మొక్కలను అతి తక్కువ ధరలో అనగా బాలాజీ నిమ్మ 25 రూపాయలు, చీని 65 రూపాయలుగా ధర నిర్ణయించి రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది. ఉపాధి హామీ పథకంలో భాగంగా నైనా వ్యక్తిగతంగానైనా ఆసక్తిగల రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బోధిషా వలి కోరారు. ఆసక్తిగల రైతులు 9052700689, 9493452536 నెంబర్లను సంప్రదించవచ్చునని తెలిపారు.

నారా భువనేశ్వరి, మాజీ మంత్రి కొల్లు రవీంద్రకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-రాయచోటి : నారా భువనేశ్వరి, మాజీ మంత్రి బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర జన్మదిన శుభ సందర్భంగా భాను హరి రెసిడెన్సి నందు కేక్ కట్ చేసి టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్గురిగింజకుంట శివప్రసాద్నాయుడు ఏగుట్ట బాబు శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ల అష్టైశ్వ ర్యాలతో సిరిసంపదలతో తులతూగాలని కోరుకుంటూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి బెస్త బీసీ సాధికార సమితి స్టేట్ కమిటీ సభ్యులు అందగాళ్ల రామయ్య, అన్నమయ్య జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పుల్లగూర రామాంజులు, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు గుర్రం సుబ్బయ్య నాయుడు, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అలాగాని రెడ్డప్ప, మాజీ సర్పంచ్ జిలాన్ భాష, మాజీ సర్పంచ్ దేవగుడిపల్లె మల్లికార్జున, రాయచోటి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కుక్రపోతుల శివశంకర్, తాటికుంట పల్లి గ్రామ అధ్యక్షుడు భాస్కర్ రాజు, రియల్ ఎస్టేట్ సుధాకర, దుగ్గనపల్లి వెంకటరామిరెడ్డి, స్టాంపు లా రమణ, గున్ని కుంట్ల సుబ్బయ్య, వెంకటరామరాజు, శివాజీ, చంద్రశేఖర్ రాజు, కూటాలు, తదితరులు పాల్గొన్నారు.

పశు బీమా పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర- రామాపురం: మండల కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో మంగళవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు రైతులకు పశు బీమా పథకం పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నమయ్య జిల్లా పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉండే చిన్న మరియు సన్నకారు రైతులు పశు పోషణపై ఆధారపడి జీవిస్తున్నారని, పాడిపశువులు గొర్రెలు. మేకలు. పెంపకం ద్వారా జీవనోపాధి పొందుతున్నారన్నారు. అటువంటి పశువులు. గొర్రెలు మేకలు, ప్రమాద శాత్తుతో మరణిస్తే పశు పోషకాలకు ఆర్థికంగా నెలకొనేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైయస్సార్ పశు బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి పశుసంవర్ధక శాఖ సహాయసంచాలకులు సుధీర్ నాథ్ బెనర్జీ. రామాపురం పశువైద్యులు ప్రవీణ్ కుమార్ రెడ్డి. విష్ణువర్ధన్ రెడ్డి. కీర్తన లు సిబ్బంది. మహేష్. గణేష్ .రైతులు పాల్గొన్నారు.